



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

మంగళవారం 14 అక్టోబర్ 2025 పేజీలు 8


అవకాశాన్ని అందిపుచ్చుకుని...

## విజయం సాధించారు

- ✦ క్రీడాకారులు ఒలంపిక్స్ స్థాయిలో రాణించాలి
- ✦ రాజకీయ స్వార్థం కోసం క్రీడలను వాడుకోవద్దు
- ✦ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 13) : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ క్రికెట్ టోర్నమెంటు ద్వారా వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకుని తమ నైపుణ్యాన్ని భయటపెట్టి ఎవ్వరూ ఊహించని విదంగా టోర్నీ విజేతలుగా జట్టు నిలిచిందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో క్రికెట్ టోర్నమెంటులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను అందజేశారు. దసరా పండగ సందర్భాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ క్రికెట్ టోర్నమెంటును నిర్వాహకులు ఏర్పాటు చేశారు. ఈ క్రికెట్ టోర్నమెంటుకు స్పెక్ట్రా వెంచర్ యజమాని జగన్‌మోహన్ రెడ్డి రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందించారు. ఈ టోర్నమెంటులో ఎవ్వరూ ఊహించని విదంగా అడ్డా ఎలెవన్ జట్టు విజేతగా నిలవగా షాద్‌నగర్ మార్నింగ్ ఎలెవన్ జట్టు రన్నరప్‌గా నిలిచారు. విజేతగా నిలిచిన జట్టుకు రూ. 1 లక్ష రూపాయల నగదు బహుమతి, రన్నరప్‌గా నిలిచిన జట్టుకు రూ. 50 వేల నగదు బహుమతిని

మిగతా 2లో



మా వాదం...

# బీసీ నినాదం

- ఓట్లు మావి.. సీట్లు మీవా.?
- పార్టీలు వేరైనా.. ఎజెండా ఒక్కటే
- ఈడబ్ల్యూఎస్ కోటా వల్ల బీసీలకు తీరని అన్యాయం
- ఒక్కటని కాదు... అన్ని రంగాల్లో అన్యాయమే
- ఈనెల 18న తెలంగాణ బంద్
- ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో ముందుకు సాగుతాం
- వికారాబాద్ జిల్లా బీసీ నేతల వెల్లడి



వికారాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 13): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ కులాల జనాభా మొదటి స్థానంలో ఉండగా మాకు అన్ని రంగాలలో వచ్చే రిజర్వేషన్‌లు చివరి స్థానంలో ఉన్నాయని బిసి నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం వికారాబాద్ క్లబ్ ఫంక్షన్ హాల్‌లో బీసీ కులాల ఐక్య కార్యాచరణ సంఘం సమావేశం మాజీ లైబ్రరీ చైర్మన్ గుడిసె లక్ష్మణ్ అధ్యక్షతన,కే. యాదశగిరి యాదవ్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుని ఆధ్వర్యంలో నిర్వహించారు. బీసీ సంఘం జాతీయ నాయకులు ఆర్.కృష్ణయ్య పిలుపు మేరకు ఈనెల 18న స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేయాలని, 42 శాతం రిజర్వేషన్‌కు వ్యతిరేకంగా న్యాయస్థానాన్ని ఆశ్రయించిన అగ్రకులాలకు వ్యతిరేకంగా కార్యాచరణ బీసీ కులాలు చెందిన అన్ని రంగాలకు చెందినవారు చర్చించారు. ఓట్లు మావి సీట్లు మీవా అన్ని పార్టీల అగ్రకులాల నాయకులను వారు ప్రశ్నించారు. అనాది నుండి అన్ని రంగాలలో బీసీ కులాలకు అన్యాయమే జరుగుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్తు తరాలలో బీసీ కులాలన్నీ బానిస బతుకుల్లోకి నెట్టి వేయబడతారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని పార్టీలలో ఉన్న బీసీ కులాల నాయకులు పార్టీలకు అతీతంగా వారి జెండాలను అజెండాలను పక్కనపెట్టి కేవలం బీసీల ఎదుగుదల కోసం అన్ని రంగాలలో ప్రాముఖ్యత ఉండే విధంగా మేమెంతో మాకు అంత అనే రిజర్వేషన్ అమలయ్యే తరహాలో ఎజెండాను ప్రామాణికంగా తీసుకొని బిసి కులాలకు చెందిన ప్రతిబిడ్డ

మిగతా 2లో

## డీసీసీ పీఠం ఈసారైనా

# ఎస్సీకి దక్కేనా?



- అభయ 'హస్తం' ఎవ్వరిని వరించేనో.?
- లెక్కలేసుకుంటున్న రాజకీయ వర్గాలు
- బరిలో భీంభరత్, మరో ఇద్దరు
- అధ్యక్ష పదవి కోసం పోటీ పడుతున్న ఆశావహులు
- జిల్లా చరిత్రలో చేవెళ్లకు దక్కని ఛాన్స్
- వెంకటస్వామికి ఇచ్చినా... వెంటనే దింపేశారు
- పశ్చిమ రంగారెడ్డికి అధిష్ఠానం అవకాశం ఇస్తుందా..?
- ఆసక్తిగా ఎదురుచూస్తున్న విశ్లేషకులు

రంగారెడ్డి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 13) : కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష పదవికి నువ్వా.. నేనా అన్నట్లుగా పోటీ కొనసాగుతోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిన నేతలు, టికెట్ దక్కని వారితో సహా ముఖ్య లీడర్లు ఈ పోస్టును ఆశిస్తూ పైరవీలు చేస్తున్నారు. పలువురు లీడర్లు బీసీ వాదం వినిపిస్తుండగా ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన నేతలు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రెసిడెంట్ బాధ్యలు స్వీకరిస్తే రాజకీయంగా ఎదగవచ్చని బావిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా ఏర్పడి నప్పటి నుంచి ఇప్పటి వరకు ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారు డీసీసీ పీఠాన్ని అధిరోహించలేరు. ఈ సారి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవిని ఎస్సీకి ఇవ్వాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. ఇప్పటి వరకు డీసీసీ చీఫ్‌గా పదవి చేపట్టిన వారిలో ఓసీ, బీసీ నేతలున్నారు. జిల్లా ఏర్పడిన తర్వాత మొట్ట మొదటి సారిగా బీసీ సామాజిక వర్గానికి చెందిన నేత బిక్షపతిగౌడ్, ఆ తర్వాత మైనార్టి నేత డీసీసీ పదవి చేపట్టారు. అనంతరం మేడ్చల్ నియోజకవర్గానికి చెందిన మరో బీసీ నేత కేఎం ప్రతాప్ అత్యధిక కాలం కాలం అధ్యక్ష పదవిని అనుభవించారు. జిల్లాల పునర్విభజన తర్వాత క్యామ మల్లేష్ రెండు సార్లు పదవీ చేపట్టారు. ఇబ్రహీంపట్నం అసెంబ్లీ స్థానానికి ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు 'క్యామ' పార్టీ టికెట్‌ను ఆశించారు. పార్టీ నుంచి ఆయనకు టికెట్ దక్కక పోవడంతో బీఆర్ఎస్‌లోకి చేరారు. ఈ సమయంలో డీసీసీ పగ్గాలను చేవెళ్ల మండలం ముడిమ్యాలకు చెందిన ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన పడాల వెంకటస్వామికి అప్పగించారు. వెంకటస్వామికి జిల్లా పగ్గాలు ఇలా అప్పగించి ఆలా తిరిగి లాక్కున్నారు. డీసీసీ ఇంచార్జిగా అతి స్వల్ప కాలం పాటు కొనసాగారు. ఇతర సామాజిక వర్గాలకు చెందిన నేతలు అప్పట్లో వెంకటస్వామిని ఇబ్బందులకు గురిచేశారు. ఎమ్మెల్యే టికెట్ కోసం ఎన్నో ఆశలు పెట్టుకున్న పడాలకు పార్టీలో ఏ పదవి కూడా దక్కలేదు. జిల్లా సారిధిగా చల్లా నర్సింహారెడ్డికి అవకాశం దక్కింది. 2019 ఫిబ్రవరి నుంచి 2023 మే 16 వరకు డీసీసీ అధ్యక్షుడిగా కొనసాగారు. జిల్లాలో రాహుల్ గాంధీ

మిగతా 2లో

## నిబద్ధత కలిగిన వారికే డీసీసీ పీఠం

ఏఐసీసీ సభ్యుడు, ఎంపి రాబర్ట్ బ్రూస్



అభ్యర్థి నుంచి దరఖాస్తును స్వీకరిస్తున్న ఏఐసీసీ సభ్యుడు, ఎంపి రాబర్ట్ బ్రూస్

రంగారెడ్డి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 13) : నిబద్ధత కలిగిన వారికే డీసీసీ పీఠం కట్టబెట్టడం జరుగుతుందని ఏఐసీసీ సభ్యుడు, ఎంపి రాబర్ట్ బ్రూస్ అన్నారు. డీసీసీ అధ్యక్షుడి ఎన్నిక సందర్భంగా చేవెళ్లలో అభిప్రాయసేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీసీసీ ఎన్నికల పారదర్శంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, పీసీసీ ఉపాధ్యక్షుడు వినయ్‌రెడ్డి, విజయరెడ్డి, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ ఒబెద్దుల్లా కొత్వాల్, చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామెన భీంభరత్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**ఇరు వర్గాల మధ్య వాగ్వివాదం..**

డీసీసీ అధ్యక్ష ఎన్నిక ప్రక్రియలో భాగంగా ముఖ్యనేతల నుంచి పార్టీ పరిశీలకులు అభిప్రాయ సేకరణ చేపడుతున్న సమయంలో ఎమ్మెల్యే కాలె యాదయ్య వర్గం, చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి భీంభరత్ వర్గీయుల మధ్య వాగ్వివాదం నెలకొంది. మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ తనను వేదికపై పిలువక పోవడంతో వేదికపై కూర్చున్న నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో జూకన్నగారి శ్రీకాంత్‌రెడ్డి కలగజేసుకున్నారు. ఇరువురి మధ్య వాగ్వివాదం జరిగింది. ఈ సమయంలో కొంత సేపు గందరగోళ పరిస్థితులు

మిగతా 2లో

# మా వాదం... బీసీ నినాదం

**మొదటిపేజీ తరువాయి...** ముందుకు సాగాలని వారు ఈ సమావేశంలో తీర్మానం చేశారు. ఈనెల 18న తెలంగాణ వ్యాప్తంగా బీసీ రిజర్వేషన్ 42 శాతం అమలయ్యే విధంగా నిరసన కార్యక్రమంలో భాగంగా తెలంగాణ బందును వికారాబాద్ జిల్లాలో ప్రతి బీసీ బిడ్డ బందులో పాల్గొని సంపూర్ణంగా విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. రైతులు మొదలుకొని ఉద్యోగులు విద్యార్థులు ఉద్యమకారులు మేధావులు అన్ని ప్రభుత్వ రంగాలలో పనిచేస్తున్న బీసీ కులాల బిడ్డలు ప్రతి ఒక్కరు తమ సహాయ సహకారాలు అందిస్తూ ఈ ఉద్యమంలో కలిసికట్టుగా ముందుకు సాగాలని రాజకీయ పార్టీలను రాజకీయాలను పక్కనపెట్టి భవిష్యత్ బీసీ తరాల బౌతవ్యం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు పేర్కొన్నారు.ఈ సమావేశంలో టీఎస్ ఈ డబ్ల్యూ ఐడిసి మాజీ చైర్మన్ జి.నాగేందర్ గౌడ్, మాజీ జడ్పీటీసీ కుక్కింద రాములు,జిల్లా ముది రాజ్ సంఘం అధ్యక్షులు పి.శ్రీనివాస్, కురుమ యాదవ సంఘం అధ్యక్షులు గోపాల్, సత్యనారా యణ, గౌడ సంఘం శ్రీనివాస్ గౌడ్,పి.సత్యనారాయణ గౌడ్, లక్ష్మణ్, ముదిరాజ్ సంఘం ప్రెసిడెంట్ బి.ఆర్ శేఖర్, నాయి బ్రాహ్మణ సంఘం ఎం.శేఖర్, రమేష్, వడ్డెర సంఘం నుంచి వి.అంజయ్య, వీఆర్.అంజయ్య, స్వర్ణకార సంఘం నుంచి టి.సురేష్ బాబు, సిహెచ్. అశోక్, వీరశైవ సంఘం నుంచి విజయ్ కుమార్అప్ప,ఉమా శేఖర్,ఆరెకటిక సంఘం నుంచి బన్సీలాల్, తమ్మలి సంఘం నుంచి చంద్రమౌళి,రాజు,అడ్వకేట్ రాజశేఖర్,లక్ష్మణ్,కుమ్మరి సంఘం నుంచి కే. మారుతి, వర్కింగ్ ప్రెసిడెంట్ లాలయ్య, వికారాబాద్ జిల్లా బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఎస్సీకి దక్కేనా?

**మొదటిపేజీ తరువాయి...** జోడో యత్రా విజయవంతంగా కావడంతో అధిష్టానం మరోసారి ఆయనకు డీసీసీ పగ్గాలు అప్పగించింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 'చల్లా'కు టీయుఎఫ్ఐడీసీ చైర్మన్ పదవిని కట్టబెట్టింది. స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా పడటంతో పార్టీ సంస్థాగత ఎన్నికలను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసేందుకు కసరత్తు ప్రారంభించింది. పదేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో పార్టీ పదవులపై నాయకులు గంపడాశ పెట్టుకున్నారు. అధ్యక్ష పదవిని ఆశించే వారి నుంచి దరఖాస్తులను స్వీకరిస్తుంది. డీసీస ఎన్నిక పారదర్శకంగా నిర్వహించేందుకు ఏఐసీసీ జిల్లాకు ఎన్నికల పర్యవేక్షులను నియమిచింది. ప్రస్తుతం ఈ పర్యవేక్షకులు జిల్లాలో పర్యటిస్తూ పార్టీ నేతలు, కార్యకర్తల అభిప్రాయాలను సేకరిస్తుంది. పది రోజుల్లో జిల్లాకు కొత్త సారథిని నియమించేలా అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే జిల్లా నుంచి డీసీసీ పదవి కోసం 15-20 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ పీఠం కోసం పార్టీ నేతల మధ్య తీవ్ర పోటీ ఏర్పండింది. ఎవరికి వారు తనకే పదవి వస్తుందన్న నమ్మకంలో ఉన్నారు. డీసీసీ పీఠం ఎవరిని వరిస్తుందా అనే అంశంపై పార్టీలో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఈ సారి ఎస్సీ సామాజిక వర్గానికి డీసీసీ పీఠం కేటాయించాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. ఒక్కసారి ఎస్సీ అభ్యర్థికి అవకాశం కల్పించాలంటున్నారు. ప్రస్తుతం ఎస్సీ అభ్యర్థులు డీసీసీ పదవికి ఆశావహులు పోటీ పడుతున్నారు. అందులో ప్రధానంగా చేవెళ్ల నుంచి నియోజకవర్గ పార్టీ ఇంచార్జి పామెన భీంభరత్ ఉన్నారు. 2003లో జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో ఆయన పోటీ చేసి తన ప్రత్యర్థిపై స్వల్ప మెజారిటీతో ఓటమి చెందారు. ప్రస్తుతం ఆయన డీసీసీ పీఠంపై ఆశలు పెట్టుకున్నారు. రేసులో ఆయన ముందంజలో ఉన్నారు. ఎస్సీ సామాజికవర్గంలో భలమైన నేత కావడంతో ఆయన పేరును అధిష్టానం పరిశీలిస్తోంది. రంగారెడ్డి జిల్లా ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు ఎస్సీ సామాజిక వర్గానికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పీఠం దక్కలేదు. ఇప్పటి వరకు జిల్లా పగ్గాలు చేపట్టిన వారిలో ఇబ్రహీంపట్నం, మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన నేతలే ఉన్నారు. ఉమ్మడి రంగారెడ్డి పాలనలో కూడ మేడ్చల్ జిల్లాకు చెందిన వ్యక్తే డీసీసీ పగ్గాలు చేపట్టారు. పశ్చిమ పశ్చి రంగారెడ్డి జిల్లాకు డీసీసీ పదవికి దక్కడం లేదు. ఈసారి ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన నేతకు జిల్లా పగ్గాలు అప్పగించి, పశ్చిమ రంగారెడ్డికి న్యాయం చేయాలని పార్టీ దళిత నేతలు కోరుతున్నారు.

## అద్భుత నాట్యంతో అలరించిన చిన్నారి హితిక



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 13): అద్భుత`మైన ఆహబావాలు, తన అభినయంతో చిన్నారి హితిక చేసిన నృత్యం వీక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. దేవీ నవరాత్రుల సంద ర్భంగా మహతి ఆర్ట్ థియే టర్స్ ఆద్వర్యంలో నిర్వహిం చిన కూచిపూడి నృత్య ప్రదర్శనల్లో షాద్‌నగర్ పట్టణానికి చెందిన 8 వతరగతి విద్యార్థి హితిక పాల్గొని అలరించింది. బ్రహ్మంజలి అనే గానంపై హితిక చేసిన నృత్యం అందరినీ ఆకట్టుకుంది. ప్రస్తుతం హితిక ప్రబోదయ డ్యాన్స్, మ్యూజిక్ అకాడమీకి చెందిన రంజు ప్రవీణ వద్ద శిక్షణ తీసుకుంటుంది. చిన్నారి హితిక ఎన్నో వేదికలపై పలు మార్లు ప్రదర్శనలు ఇచ్చి అందరి మెప్పు పొందింది. కూచిపూడి నృత్య పోటీలలో పాల్గొన్న హితిక ప్రముఖ నాట్య గురువు సజని వల్లభనేని చేతుల మీదుగా ప్రశంశా పత్రంతో పాటుగా మెమెంటోను అందుకుంది.

# అవకాశాన్ని అందిపుచ్చుకుని... విజయం సాధించారు




విజేతలకు నగదు బహుమతిని అందిస్తున్న ఎమ్మెల్యే

**మొదటిపేజీ తరువాయి...** ఎమ్మెల్యే అందజే శారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో ఉన్న క్రీడాకారులను వెలికి తీసేందుకు ఇలాంటి టోర్నమెంటును ఎంతో ఉపయోగపడతాయన్నారు. 2034 సంవత్సరలో హైదరాబాద్ వేదికగా జరిగే ఒలంపిక్స్ క్రీడల్లో షాద్‌నగర్ నియోజక వర్గానికి చెందిన క్రీడాకారులు పాల్గొనాలని ఆయన ఆకాంక్షించారు. క్రీడాకారులకు ప్రోత్సాహం అందించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానన్నారు. కొంత మంది రాజకీయాల కోసం క్రీడా పోటీలను వాడుకొంటారని అలాంటి చిల్లర పనులు తమకు అలవాటు లేదన్నారు. ఎన్నికల వేల ఏర్పాటు చేసే సీజనల్ క్రికెట్ పోటీలు కాకుండా నిరంతరం క్రీడాకారులను ఉత్తేజ పరచడానికి పోటీలు నిర్వహించాలన్నారు. రాజకీయాలకు, కులాలు, మతాలకు స్థానం లేకుండా క్రీడాకారులంతా ఒక జట్టుగా విజయం కోసం పోరాడటం ద్వారా తమ ఐకమత్యాన్ని చాటిన వారవుతారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి హయాంలో క్రీడారంగానికి పెద్ద పీట వేస్తున్నామన్నారు. ఇందులో బాగంగానే కోట్ల రూపాయల నిధులతో క్రీడా ప్రాంగణాలతో పాటు సౌకర్యాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నంత వరకు క్రీడాకారులకు, క్రీడలకు సహకరిస్తానని, నైపుణ్యం కలిగిన క్రీడాకారులు ఏమాత్రం నిరాశ చెందవద్దన్నారు. ప్రతిభ ఉన్న వారికి పట్టం కట్టే విదంగా తమ కార్యక్రమాలు ఉంటాయన్నారు.

*నెక్ట్ టోర్నమెంట్‌లో నా టీంకు నేనే కెప్టెన్ ...*

ఈ సారి ఏర్పాటు చేసే టోర్నమెంటులో తన టీం కూడా ఉంటుందని తన టీం పేరు నేషనల్ ఫ్రంట్ టీం అని దానికి తానే కెప్టెన్‌గా ఉండి విజయం సాదిస్తానని ఎమ్మెల్యే శంకర్ క్రీడాకారులను నవ్విస్తూ ఉత్తేజపరిచారు. క్రీడలపై తనకు ఎంతో ఆసక్తి ఉంటుందని ఇటీవలే హైదనరాబాద్‌కు చెందిన తిలక్ వర్మ బ్యాటింగ్ చూస్తూ మగ్దుడయిపోయానన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తిలక్‌వర్మ లాంటి క్రీడాకారులు ఎంతో మంది ఉన్నారని వారిని గుర్తించి ప్రోత్సహించడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణారెడ్డి, తిరుపతి రెడ్డి, భస్వం అగ్గనూరి, రఘునాయక్, వీరేశం, పురుషోత్తం రెడ్డి, కొప్పునూరి ప్రవీణ్, ఐసిఎస్ఎస్ కృష్ణ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# నిబద్ధత కలిగిన వారికే డీసీసీ పీఠం

**మొదటిపేజీ తరువాయి...** ఏర్పడ్డాయి. ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, డీసీస అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి జోక్యం చేసుకున నేతలకు నచ్చ చెప్పడంతో గొడవ సద్దుమణిగింది.

*ఇలా వచ్చి అలా వెళ్లిన ఎమ్మెల్యే కాలె యాదయ్య ..!*

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడి ఎన్నిక కోసం చేవెళ్లలో సోమవారం ఉద యం ఎ-బ్లాక్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తల నుంచి అభిప్రాయ సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ సభ్యుడు, ఎంపి రాబర్ట్ బ్రూస్‌తో పాటు పార్టీ నుంచి విచ్చేసి పరిశీలకులు హాజరయ్యారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య సమావేశానికి ఇలా వచ్చి అలా వెళ్లాడు. వేదికపై ఉన్న పరిశీలకులను పలకరించి వెళ్లిపోయారు.



ఏఐసీసీ సభ్యుడు, ఎంపి రాబర్ట్ బ్రూస్‌ను పలకరిస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

# సీఎంను కలిసిన బిజెపి నాయకులు ఆచారి





ఆమనగల్లు మేజర్ న్యూస్ (అక్టోబర్ 13) రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సోమవారం ఆయన నివాసంలో జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఆచారి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈ నెల 31 న నిర్వహించే తన కుమారుడు భరత్ నిశ్చితార్థ కార్యక్రమానికి హాజరు కావాలని ఆహ్వానించారు. అనంతరం ఆమనగల్లు మండలం తోపాటు, పట్టణ కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని, నాలుగు మండలాలకు కూడలి అయిన ఆమనగల్లు లో సబ్ రిజిస్టర్, ఎస్ టి ఓ, ఆర్ టి ఏ, కార్యాలను ఏర్పాటు చేసి ప్రజలు ఇబ్బందులు తొలగిం చాలని కోరారు. అందుకు సీఎం సానుకూలంగా స్పందించినట్లు ఆయన వివరిం చారు. రేవంత్ మిత్ర మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు అసిఫ్ అలీ , రాష్ట్ర ఉపాధ్యక్షుడు లింగంపల్లి ఆనంద్ పాల్గొన్నారు.

## హత్య కేసులో నిందితురాలు అరెస్టు



కేశంపేట, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 13): కేశంపేట మండల కేంద్రంలో శనివారం అర్ధరాత్రి జరిగిన కొప్పు కుమార్ హత్య కేసులో నిందితురాలు, మృతుని భార్య మాధవిని సోమవారం అరెస్టు చేసినట్లు సీఐ నరహరి తెలిపారు. కుమార్, మాధవిలు గొడవపడిన కారణంగా అర్ధరాత్రి సమయంలో మాధవి సిమెంట్ రాయితో పడుకున్న భర్త కుమార్ తలపై, ఛాతిపై కొట్టగా అతను అక్కడికక్కడే మృతి చెందాడు. చనిపోయిన కుమార్‌ను ఇంటి ముందు నీటి సంపులో పడవేసింది. ఈ విషయంపై మృతుని అన్న కొప్పు జంగయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపి నిందితురాలు మాధవిని అరెస్టు రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

# పెండింగ్ దరఖాస్తులు లేకుండా చూడాలి

**● జిల్లా కలెక్టర్ మను చౌదరి ● ప్రజల ఆర్జీలపై అధికారులు వెంటనే స్పందించాలి**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్, (అక్టోబర్, 13):** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పెండింగ్ లేకుండా, ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అధికారులను ఆదేశించారు. సోమ వారం కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుండి నేరుగా దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, డి. విజయేందర్ రెడ్డి, అలాగే జిల్లా రెవెన్యూ అధికారి జె.ఎల్.బి. హరిప్రియ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ – "ప్రజావాణి ద్వారా వచ్చిన అర్జీలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని తక్షణ చర్యలు తీసుకోవాలి. ప్రజలకు ప్రజావాణి నిర్వహణపై నమ్మకం కల్పించే బాధ్యత అధికారులదే" అని పేర్కొన్నారు. ప్రజల వద్ద నుండి వచ్చిన దరఖాస్తులను కలెక్టర్ స్వయంగా స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకుని, సంబంధిత శాఖలకు ఎండార్స్‌మెంట్ చేశారు. అలాగే, పెండింగ్‌లో ఉన్న ఆర్జీలపై జాప్యం లేకుండా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. "అవసరమైతే క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించా లి. తిరస్కరించే దరఖాస్తులకుగాను అర్జీదారులకు స్పష్టమైన కారణాలు తెలపాలి. ప్రజావాణి ప్రధాన ఉద్దేశం ప్రజల సమస్యలకు పరిష్కారం చూపడమే" అని కలెక్టర్ మను చౌదరి స్పష్టం చేశారు. సోమవారం రోజు ప్రజావాణిలో మొత్తం 81 ఆర్జీలు స్వీకరించబడ్డాయి. వీటిలో ఇందిరమ్మ ఇండ్లు, రెవెన్యూ, వైద్య ఆరోగ్య, విద్య, పౌరసరఫరాలు వంటి విభాగాలకు సంబంధించిన దరఖాస్తులు ఉన్నాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అధ్యక్షుల నియామకంలో భాగంగా మేడ్చల్ కాంగ్రెస్ నాయకులతో

# ఏఐసీసీ పరిశీలకురాలు ముఖాముఖి

**● మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో సమావేశం ఎస్ఎన్ఆర్ వేద కన్వెన్షన్‌లో చర్చలు**



**షామిర్ పేట,మేజర్ న్యూస్ (అక్టోబర్, 13):** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షుల నియామక ప్రక్రియలో భాగంగా, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుని నియామకానికి సంబంధించిన అభిప్రాయ సేకరణ సమావేశం సోమ వారం రోజు మేడ్చల్ నియోజక వర్గంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ పరిశీలకురాలు డాక్టర్ అంజలి నింబల్కర్ హాజరై, నియోజకవర్గానికి చెందిన ప్రధాన నాయకులు, కార్యకర్తలతో ముఖాముఖీగా చర్చించారు. జిల్లా అధ్యక్ష పదవికి ఆసక్తి చూపిన నాయకుల బయోడేటాలను పరిశీలించి, వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సమావేశం మేడ్చల్ నియోజక వర్గ ఇన్‌చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో అంతాయిపల్లి ఎస్ఎన్ఆర్ వేద కన్వెన్షన్ హాల్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి, జిల్లా స్థాయి ప్రముఖ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీసీసీ పరిశీలకురాలు సింగాపురం ఇందిర, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మేడ్చల్ మాజీ శాసన సభ్యులు మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, రాష్ట్ర నాయకుడు నక్కా ప్రభాకర్ గౌడ్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ యం. శరత్ చంద్ర రెడ్డి, టీపీసీసీ జనరల్ సెక్రటరీ పీసరి మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే ఏ బ్లాక్, బీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ సెల్ చైర్మన్లు, అనుబంధ సంస్థల నాయకులు, మండల, మున్సిపల్, కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యూఐ అధ్యక్షులు,ఉపాధ్యక్షులు మరియు నియోజకవర్గానికి చెందిన అనేక మంది కార్యకర్తలు సమావేశంలో పాల్గొన్నారు. సమావేశం సజావుగా, చర్చాత్మక వాతావరణంలో సాగింది. నాయకులు పార్టీ బలోపేతం కోసం తమ అభిప్రాయాలను ఏఐసీసీ పరిశీలకురాలికి తెలియజేశారు. పార్టీని మరింత బలపరచడం, కార్యకర్తల ఐక్యతతో రాబోయే ఎన్నికల్లో విజయాన్ని సాధించడమే లక్ష్యమని నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.




# భక్తులతో కిటకిటలాడిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం



**రెండవ రోజు హెూమం, కుంకుమార్చన కార్యక్రమాలు**

పరిగి. మేజర్ న్యూస్ (అక్టోబర్ 13).
పరిగి పట్టణంలో గత రెండు రోజులుగా జరుగుతున్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి చతుర్థ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండవ రోజు భక్తులతో ఆలయం కిటకిటలాడింది. బ్రహ్మో త్సవాల్లో భాగంగా రెండవ రోజు హెూమం నిర్వహించారు. కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఎదుర్కోలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





దమ్మాయిగూడ మున్సిపల్ కార్యాలయంలో ఆర్టీఐ 2025 వారోత్సవాలు దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ నూకల వెంకట్ రెడ్డి అధ్యక్షతన వైభవంగా జాతిగాయి. సోమవారం ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ RTI 2025 Act ప్రకారం మున్సిపల్ ప్రజలు సమస్యలు ఏ విధంగా పరిష్కారించుకోవచ్చు అని అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ఎ.వెంకటేషం. కార్యాలయ సిబ్బంది, మరియు మున్సిపల్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..... **కీసర,మేజర్ న్యూస్(అక్టోబర్ 13):**

## కరాటే పోటీల్లో సత్తా చాటిన ఎస్.ఎస్.ఆర్ స్కూల్ విద్యార్థులు



**శామీర్ పేట,మేజర్ న్యూస్ (అక్టోబర్13):**
హైదరాబాదులో జరిగిన 3వ సోమస్పేట్ ఓపెన్ టైక్వాండో ఛాంపియన్ షిప్‌లో మూడు చింతల పల్లి మండల కేంద్రంలోని ఎస్.ఎస్.ఆర్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. టైక్వాండో గ్రాండ్ మాస్టర్ జయంత్ రెడ్డి చేతుల మీదుగా ఎస్.ఎస్.ఆర్ పాఠశాలలో 10వ తరగతికి చదువుతున్న మణికంఠ గోల్డ్ మెడల్, 9వ తరగతికి చదువుతున్న వరుణ్ సిల్వర్ మెడల్, 8వ తరగతికి చదువుతున్న సుశాంత్ కాంస్య మెడల్, సబ్ జూనియ్ కేటగిరి 6వ తరగతి చదువుతున్న శ్రీమాన్ సిల్వర్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా కరాటే మాస్టర్ శ్రీకాంత్ ఎస్.ఎస్.ఆర్ స్కూల్ చైర్మన్ రవీందర్ రెడ్డి, డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి ప్రిన్సిపల్ రాధిక, ఇరుమయ్య, విద్యార్థులను అభినందించారు.

## గ్రామ పంచాయతి ఆస్తులను రెగ్యూలర్‌గ మేంటనైజ్ చేయాలి

**● పంచాయతి రికార్డులను సక్రమంగా ఉంచుకోవాలి**
**● డివిజనల్ పంచాయతి అధికారి ప్రవీణ్‌కుమార్**



**పెద్దేముల్,మేజర్ న్యూస్ ( ఆక్టోబర్ 13):** గ్రామ పంచాయతి ఆస్తులను రెగ్యూలర్‌గ మేంజనైజ్ చేయాలని ... పంచాయతి రికార్డులను సక్రమంగా ఉంచుకోవాలని తాండూరు డివిజనల్ పంచాయతి అధికారి ప్రవీణ్‌కుమార్ అన్నారు. సోమవారం పెద్దేముల్ మండల కందనెల్లి గ్రామ పంచాయతిని సందర్శించి రికార్డులను పరిశీలించారు. పెద్దేముల్ మండల ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రతన్‌సింగ్‌తో కలసి నర్సరీలను తనికి చేశారు. గ్రామంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పారిశుధ్య పరిశుభ్రతపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డివిజనల్ పంచాయతి అధికారి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ గ్రామ పంచాయతి పరిదిలోని ఆస్తులను రెగ్యూలర్‌గా మేంజనేజ్ చేయాలని పంచాయతి కార్యదర్శి సూచించారు. నర్సరీలను పరిశీలించి మొక్కలను పరిరక్షించాలని,ఎప్పటికప్పుడు పర్సరీల్లో పరిశుభ్రంగా పాటించాలన్నారు. గ్రామంలో ఏలాంటి పిర్యాదులు రాకుండా చుడాలన్నారు. సమస్యలపై ఎప్పటి కప్పుడు పరిష్కరించాలన్నారు. వారితో పాటు పెద్దేముల్ ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రతన్‌సింగ్, తదితరులు పాల్గోన్నారు.



# కొత్త, పాత లేదు పార్టీలో అందరికి సమాన అవకాశాలు



- మహేశ్వరం ఇంచార్జీకి చెన్నగారి లక్ష్మారెడ్డి
- బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు
- కండువాలు కప్పి పార్టీలో ఆహ్వానించిన కెఎల్ఆర్

కందుకూరు,మేజర్ న్యూస్ ( అక్టోబర్ 13):కాంగ్రెస్ పార్టీలో కొత్త పాత లేదని అందరికి సమాన అవకాశాలు దక్కుతాయని మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి,మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం కందుకూరు మండలం దాసర్లపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీకి చెందిన జంబుల శివరాం రెడ్డి, పలువురు నేతలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో కెఎల్ఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు.ఈ సందర్భంగా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కందుకూరు మండలం కాంగ్రెస్ కు కంచుకోటగా మారుతుందని, సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, ఫ్యూచర్ సిటీ ఐకానిక్ గా నిలవటంతో ప్రజలు హస్తంపార్టీ వైపు మొగ్గుతున్నారన్నారు. ఫ్యూచర్ సిటీతో మహేశ్వరం మహానగరంగా అభివృద్ధి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలు గెలిచి బహుమతిగా ఇద్దామని సూచించారు.భవిష్యత్ తరాలకు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్, మాజీ జడ్పిటిసి బొక్క జంగారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి,డైరెక్టర్లు, కందూరి యుగంధర్ గౌడ్, సాధ పాండురంగారెడ్డి, కంబాలపల్లి విష్ణువర్ధన్ రెడ్డి,సీనియర్ నాయకులు సరికొండ మల్లేష్,గంగుల ప్రభాకర్ రెడ్డి, రాణా ప్రతాప్ రెడ్డి, మదనపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ జయమ్మ జంగయ్య, మీగడ శేఖర్, రహీస్ ,పి రాములు, నల్లి యాదయ్యకె. కృష్ణ,కె. శివశంకర్, కే, శేఖర్,ఎస్. కృష్ణ, లింగమయ్య, శ్రీపదయ, రంగయ్య, నరసింహ, శ్రీరాములు,యు. మహేష్, యు. రాములు, అలీ, బుగ్గ రాములు,యు. అంజయ్య, యు. జంగయ్య, మహేష్, శ్రీగాది రమేష్, కత్తుల రమేష్, పోలేమోని విష్ణు, బుక్క రమేష్, బుక్క శివ, ఉప్పుల వీరయ్య, ఉప్పల ఇస్తారి, తాండ్ర జంగయ్య, కాంట్రా సాయిలు, మండలం నాయకులు, మార్కెట్ కమిటీ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, దాసర్లపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వివిధ విభాగాల నేతలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేసిన సత్యనారాయణరెడ్డి





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 13): విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేసిన విద్యార్థులు కష్టాలను జయించి కష్టపడి చదివి ఉన్నత్తులుగా ఎదగాలని రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యుడు చింపుల సత్యనారాయణరెడ్డి అన్నారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని దేవునిఎర్రవల్లి వార్డు ప్రభుత్వ పాఠశాలకు రామన్నగూడ గ్రామానికి చెందిన 6మంది విద్యార్థులు ప్రతిరోజు నడుచుకుంటూ పాఠశాలకు వస్తున్న విషయం తెలుసుకుని సత్యనారాయణరెడ్డి మంచి మనస్సుతో స్పందించి సోమవారం స్వంత డబ్బులతో సైకిళ్లను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నతులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. కష్టాలను జయించినప్పుడే విజయం సాధిస్తారన్నారు. విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయులు బోధించిన పాఠాలు శ్రద్ధగా వినాలన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాణిక్యరెడ్డి, పాఠశాల కమిటీ చైర్మెన్ కరికే శ్రీనివాస్, నాయకులు రాజిరెడ్డి, శ్రీనివాస్, మల్లారెడ్డి, రవీందర్, కరికే సత్యనారాయణ, శివయ్య, జంగయ్యగౌడ్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## హైదర్ షాకోట్‌లోని అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలి : అంబేద్కర్ కమిటీ సభ్యులు



గండిపేట్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 13)బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హైదర్ షాకోట్ ఎస్సీ బస్తి అంబేద్కర్ భవనం సమీపంలో అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని సోమవారం బి జె ఎం సి కమిషనర్ శరత్ చంద్ర కు వినతి పత్రాన్ని అందజేసిన అంబేద్కర్ కమిటీ సభ్యులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదర్ షాకోట్ అంబేద్కర్ భవనం ఎదురుగా నానాజీ అనే వ్యక్తి టి ఎస్ బి పాస్ అనుమతులు లేకుండా 200 గజాలలో నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్ తీసి సెట్ బ్యాక్ వదలకుండా నిర్మాణాన్ని చేపడుతున్నాడు. దీని కారణంగా తమ అంబేద్కర్ భవనం ఆవరణలో ఉన్న నిర్మాణాలు దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. ఈ విషయాన్ని సదరు నిర్మాణదారుడిని తెలపగా అతడు తనకు రిజిస్ట్రేషన్ చేసిన దానిలో ఒక అంగుళం కూడా స్థలాని వదలను పూర్తి స్థలంలో నిర్మాణం చేపడతాను. మీకు అభ్యంతరముంటే మీకు నచ్చిన చోట ఫిర్యాదు చేసుకోండి అని బెదిరింపులకు దిగుతున్నారని వాపోయారు. ఈ విషయాన్ని బి జె ఎం సి కమిషనర్ శరత్ చంద్ర దృష్టికి తీసుకెళ్లి వినతి పత్రాన్ని అందజేశామన్నారు. వెంటనే స్పందించిన కమిషనర్ సంబంధింత శాఖ అధికారులు నిర్మాణాలను నిలిపివేయమని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల ప్రేమ్ కుమార్, పెద్దమాల లక్ష్మణ్, కట్ట విష్ణు , లింగాల విజయ్ కుమార్, కట్ట రాజు, పెద్దమాల సుదర్శన్, అంబేద్కర్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను త్వరగా నిర్మాణం చేసుకోవాలి : కొందుర్గు పంచాయితి కార్యదర్శి సురేఖ

కొందుర్గు, మేజర్‌న్యూస్(అక్టోబర్ 13): ఇందిరమ్మ ఇండ్లను లబ్దిదారులు త్వరగా నిర్మాణం చేసుకోవాలని కొందుర్గు మండల కేంద్రం పంచాయితి కార్యదర్శి సురేఖ సూచించారు. సోమవారం మండల కేంద్రానికి చెందిన గడ్డమీది చాకలి బాబమ్మ ఇందిరమ్మ ఇళ్ళు స్లాబ్ నిర్మాణపు పనులను పంచాయితి కార్యదర్శి సురేఖ ప్రారంభించారు. ఈ సంద ర్భంగా పంచాయితి కార్యదర్శి సురేఖ మాట్లా డుతూ మండల కేంద్రానికి మెత్తం 90 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, వాటిలో 67 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారం భమ య్యాయని తెలిపారు. 59 ఇందిరమ్మ ఇండ్లు బెస్‌మెట్ లేవల్ వరకు నిర్మాణం కాగా, వారి బ్యాంకు ఖాతాల్లో లక్ష రూపాయల చోప్పున జమ అయ్యాయని, రూఫ్ లేవల్ 29 ఇండ్లు నిర్మాణం జరిగాయని, మరో నాలుగు ఇండ్లు స్లాబ్ వరకు పూర్తి అయినట్లు తెలిపారు. బెస్‌మెట్ లేవల్, రూఫ్ లేవల్, స్లాబ్ వరకు నిర్మాణం పూర్తి కాగానే లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ అవుతున్నాయని వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకులు కందుకంల రాములు గౌడ్, గడ్డమీది చాకలి రాములు, సూర్య ప్రకాష్ (సూరి), సుగుణ, మాధవి, విజయ్, సేరిగూడెం శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు రాయితీపై యంత్ర పరికరాలు

### మండల వ్యవసాయ అధికారి వెంకటేష్



మంచాల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 13) : రైతులకు రాయితీపై యంత్ర పరికరాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద రైతులకు సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలు మంజూరు కావడం జరిగిందని తెలిపారు. ఇందులో.. స్ప్రేయర్లు ( 165) , పవర్ స్ప్రేయర్లు ( 28), రోటోవేటర్ (8), ట్రాక్టర్ పరికరాలు (12), సీడ్ కట్టర్ ( 2) , పవర్ టిల్లర్ (1), గ్రాస్ కట్టర్ (3), ఫర్టి లైజర్ డ్రిల్ (2), గడ్డి కత్తిరించే యంత్రం (3) , మొక్క జొన్న నూర్పిడి యంత్రం (1) అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు 50శాతం సబ్సిడీ, జనరల్ రైతులకు 40 శాతం సబ్సిడీ ఉంటుందని వివరించారు. కావాల్సిన రైతులు అప్లికేషన్ ఫారంతో పాటు, ఆధార్ కార్డు జిరాక్స్, భూమి పాసు బుక్, ట్రాక్టర్ పరికరాలు కావాల్సిన వారు ట్రాక్టర్ ఆర్‌సీ జిరాక్స్‌లతో వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని సూచించారు.

## మామిడిపల్లిలో జిమ్స్ ఆసుపత్రి ఉచిత వైద్య శిబిరం విజయవంతం






నందిగామ, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 13): నందిగామ మండలం మామిడిపల్లి గ్రామంలో సోమవారం జీమ్స్ మెడికల్ కళాశాల, ఆసుపత్రి, సింబయోసిస్ యూనివర్సిటి వాఇ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి మామిడిపల్లితో పాటు సమీప గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈసందర్భంగా ఆసుపత్రి వైద్య బృందం ఆధ్వర్యంలో ఆప్తాల్మాలజీ, ఆర్థోపెడిక్స్ (మోకాలినొప్పి, కీళ్ళ నొప్పులు)నేఫ్రాలజీ ( కిడ్నీ), గైనకాలజీ తదితరాలతో పాటు సాధారణ జబ్బులకు సంబంధించిన వైద్య నిపుణులు ప్రజలకు ఉచితంగా బిపి, షుగర్, పల్స్, బరువు తదితర పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు.ఈ సందర్భంగా ఆరోగ్యాన్ని పరిరక్షించుకునేందుకు ప్రజలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వైద్యబ బుందం ఆధ్వర్యంలో 110మందికి ఉచితంగా వివిధ రకాల పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో వైద్య బృందం డాక్టర్ రఘురామ్, డాక్టర్ విరాజ్ కుమార్, డాక్టర్ కార్తీక, డాక్టర్ కృష్ణ ప్రసన్నలతో పాటు జిమ్స్ ఆసుపత్రి వివిధ విభాగాల వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సోమాస్ ఫిట్ ఓపెన్ తాయ్‌క్వాండో చాంఫియన్ షిప్ 2025




మణికొండ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 12) : మణి కొండ మున్సిపల్ పరిధిలోని సుందర్ గార్డెన్స్‌లో సోమాస్‌ఫిట్ ఓపెన్ తాయ్ క్వాండో చాంపియన్‌షిప్ 2025 ను మొదలు పెట్టామని సోమాస్‌పిట్ అకాడమీ వ్యవస్థాపకులు విజయ్‌కుమార్ సోమ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చీఫ్ గ్రాండ్ మాస్టర్ జయంత్‌రెడ్డి హజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ చాంఫియన్ షిప్‌లో మొత్తం 370 మంది క్రీడాకారులు పాల్గొని తమ తమ ప్రతిభలను చాటుకున్నారని అన్నారు. తాయ్‌క్వాండో ద్వారా యువత తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొవడంతో పాటు అంతర్జాతీయ స్థాయికి ఎదగవ చ్చని అన్నారు. అనంతరం ప్రత్యేక అతిథులుగా వచ్చిన సురేష్ దరెల్లి, మాలిక్, మెయిన్, హనుమంతు విజేతలకు మెడల్స్ ప్రదానం చేశారు.



# చదువుకుంటేనే సమాజంలో గుర్తింపు...

● జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు తెలంగాణ గురుకుల పాఠశాలల్లో షీ టీం అవగాహన సదస్సు ● విద్యార్థులకు షీటీం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించిన ● తాండూరు డీఎస్పీ బాలకృష్ణరెడ్డి



మాట్లాడుతున్న తాండూరు డీఎస్పీ బాలకృష్ణరెడ్డి



డీఎస్పీకి సన్మానం చేస్తున్న ప్రిన్సిఫాల్ ప్రవీణ

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 13):** చదువుకుంటేనే సమాజంలో గుర్తింపు ఉంటుందని ... మహిళల రక్షణ సీ టీం లక్ష్యమని తాండూరు డీఎస్పీ బాలకృష్ణరెడ్డి అన్నారు. సోమవారం పెద్దేముల్ కందనెల్లి గ్రామ శివారలో ఉన్న తెలంగాణ గురుకుల పాఠశాలల్లో వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి ఆదేశాల మేరకు తాండూరు సబ్ డివిజన్ షీ టీం అధ్వర్యంలో విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, తాండూరు డీఎస్పీ విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ప్రతి విద్యార్థిని షీ టీం పై అవగాహన ఉండాలన్నారు. 100 డైల్, 181 డైల్, సైబర్ క్రైమ్, 1930, గుడ్ బ్యాడ్ టచ్ అలాగే బాల్య వివాహలు, నైతిక విలువలు, జీవితంలో వచ్చె ఓడిదుడుకుల గురించి, జీవితంలో వచ్చె సమస్యలు ఏలా ఎదురుకోవాలి , విద్యా ప్రాముఖ్యతతో పాటు పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అథితిగా తాండూరు డీఎస్పీ బాలకృష్ణరెడ్డి పాల్గోని మాట్లాడు తూ ప్రతి విద్యార్థి బాగ చదివి తల్లి తండ్రులతో పాటు పాఠశాలకు, గురువులకు మంచి పేరు తీసుకరావాలన్నారు. చదువుకుంటేనే సమాజం లో గుర్తింపు వస్తుందన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు సైబర్ క్రైమ్ మేసాల పట్ల , బ్యాంకింగ్ పట్ల, ఆన్‌లైన్ పట్ల అను క్షణం అప్రమత్తంగా ఉండాలన్నారు.

విద్యార్థిణీలు ఎక్కడికి వెల్లిన ఒకరికి ఒకరు తోడుగా వెళ్లడం మంచిదన్నారు. ఒంటరిగా ఎవరు భయటకు వెళ్లరాదని సూచించారు. ప్రతి విద్యార్థి లక్ష్యంగా పెట్టుకోని చదివి ఉన్నత శిఖరాలకు ఎదుగాలన్నారు. చిన్న తనంలో బాల్య వివాహలు చేస్తే ప్రభుత్వం చట్ట పరమైన చర్యలు తీసుకోవడంతో పాటు , వారికి మద్దతు పలకిన వారిపై కూడ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో ఎవరైన బాల్య వివాహలు చేస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని, చెప్పిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. సైబర్ క్రైమ్ మోసాలకు ఎవరైన గురైతే 1930 సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి పిర్యాదు చేయాలని సూచించారు.మహిళలు, యువతులు ఆపద సమయంలో డయల్ 100, షీటీం 181లకు కాల్ చేసి పోలీస్ సహయం తీసుకోవాలన్నారు.

బాల్య వివాహలకు ఎవరు ప్రోత్సహించరాదన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గురుకుల పాఠశాల ప్రిన్సిఫాల్ ప్రవీణ , తాండూరు సబ్ డివిజన్ షీ టీం ఇన్‌చార్జీ శేఖర్, వికారాబాద్ కళాబృందం ఇన్‌చార్జీ ఆశోక్‌తో పాటు పోలీస్‌సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గోన్నారు.






# గడువు 4 రోజులు మాత్రమే

● నిన్న వచ్చిన దరఖాస్తులు 58
● మొత్తం 118కి చేరిన దరఖాస్తుల సంఖ్య



**వికారాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 13):** వికారాబాద్ జిల్లాలో మద్యం షాప్‌లకు టెండర్ల దరఖాస్తుల ప్రక్రియ కొనసాగుతుంది. జిల్లాలో మొత్తం 59 వైన్ షాప్‌లకు వికారాబాద్‌లో ఎక్సైజ్ అధికారులు దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. సెప్టెంబర్ 26వ తేదీన ప్రారంభమైన ధరఖాస్తులు ప్రక్రియ ఈ నెల 18 నాటికి ముగియనుంది. అయితే నిన్న ఒక్క రోజు 58 దరఖాస్తులు రాగ జిల్లా వ్యాప్తం గా మొత్తం దరఖాస్తుల సంఖ్య 118కి చేరినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. అయితే గత సంవత్సరంతో పోల్చితే ఈ ఏడాది దరఖాస్తులు భారీ స్థాయిలో పడిపోయినట్లు తెలుస్తుంది. వ్యాపారులు దరఖాస్తులు చేసుకునేందుకు ఆసక్తి చూపకపోవడంతో అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే దరఖాస్తుల సంఖ్య పెంచేందుకు అధికారులు ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నారు. మిగిలిన 4 రోజుల్లో దరఖాస్తులు పెరుగుతాయా లేదా వేచి చూడాలి.

# 19లోపు జిల్లా అధ్యక్షుడి ఎన్నిక పూర్తి

● ఏఐసిసి అబ్జర్వర్ సూరజ్ సింగ్ ఠాకూర్




సమావేశంలో మాట్లాడుతున్న ఏఐసిసి అబ్జర్వర్ సూరజ్ సింగ్ ఠాకూర్

**వికారాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 13):** కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవి కోసం అభిప్రాయ సేకరణ చేయనున్నట్లు ఏఐసిసి అబ్జర్వర్ సూరజ్ సింగ్ ఠాకూర్ అన్నారు. రాష్ట్రంలో జెండా, దండా కార్యక్రమాన్ని ఉధృతం చేయనున్న ట్లు స్పష్టం చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సత్యభారతి ఫంక్షన్ హాల్ లో జిల్లా కాంగ్రెస్ పార్టీ సమావేశం అనంతరం మీడియా సమావేశం నిర్వహించా రు. ఏఐసిసి అబ్జర్వర్ సూరజ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ.. జిల్లా అధ్యక్ష పదవిని ఆశించే ఆశావాహుల దరఖాస్తులను స్వీకరించనున్నామని తెలిపారు. 2025 అక్టోబర్ 19 వరకు జిల్లా అధ్యక్షున్ని ప్రకటించనున్నామని ఆయన స్పష్టం చేసారు. నేటి నుండి ఈనెల 19 వరకు జిల్లాలోనే ఉంటానని ఆయన వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల ఇండ్లకు వెళ్ళి పార్టీ పురోభివృ ద్ధికి అవసరమగు సలహాలు సూచనలు తీసుకుంటామని అన్నారు. బూత్ స్థాయి కార్యకర్తల నుండి జిల్లా స్థాయి కార్యకర్తలను సమన్వయ పరుస్తూ ముందుకు వెళ్తామన్నారు. కాంగ్రెస్ జెండా, దండా కార్యక్రమాన్ని ఉధృతం చేసేందుకు కార్యకర్తలను చైతన్యం చేస్తామని స్పష్టం చేశారు. పీసీసీ అబ్జర్వర్ బెల్లయ్య నాయక్, నీలిమ, వేణు గౌడ్, డీసీసీ అధ్యక్షులు, పరిగి ఎమ్మె ల్యే రాంమోహన్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే బుయని మనోహర్ రెడ్డి, టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి చామల రఘుపతి రెడ్డి, వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అర్ధ సుధాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల ఏర్పాటుపై ప్రజాభిప్రాయ సేకరణ



**కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 13):** కొడంగల్‌కు మంజూరైన మెడికల్, వెటర్నరీ కళాశాలలు, పాత కొడంగల్‌లో సమీకృత గురుకులాలను ఇతర ప్రాంతాలకు తరలించకుండా స్థానికంగానే ఏర్పాటు చేయాలని కొడంగల్ అభివృద్ధి, పరిరక్షణ ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం కొడంగల్‌లో ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా సంతకాల సేకరణతో వారి అభిప్రాయాలను అడిగి తెలుసు కున్నారు. వ్యాపారులు, కుల, మత వర్గ బేధం లేకుండా ప్రతీ ఒక్కరూ సంపూర్ణ మద్దతు తెలిపినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్య కార్యాచరణ కమిటీ కన్వీనర్ కోట్రికె లక్ష్మీనారాయణగుప్త, కో కన్వీనర్‌లు జీ.సురేశ్‌కుమార్, ఎరన్‌పల్లి శ్రీనివాస్, రమేశ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణం విలువ తెలుసుకునే శిక్షణ

● 'పునర్జన్మ' సిపిఆర్ అవగాహన సదస్సు ● అత్యవసర సమయాల్లో ప్రాణరక్షణకు సిపిఆర్ నేర్చుకోవాలి ● డాక్టర్ ఉమా గౌరి




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్, (అక్టోబర్, 13):** ప్రాణం కాపాడే శిక్షణగా సిపిఆర్ (హృదయ–శ్వాస పునరుద్ధరణ) పద్ధతిపై అవగాహన కల్పించేందుకు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో సోమవారం "పునర్జన్మ" పేరుతో ప్రత్యేక సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ సీ. ఉమా గౌరి ఆధ్వర్యంలో నిర్వహించారు.

సదస్సులో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, పత్రికా ప్రతినిధులు, అలాగే ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు సిపిఆర్ పద్ధతులపై ప్రత్యక్షంగా శిక్షణ అందించారు. ఈ సందర్భంగా జిల్లా డిప్యూటీ కలెక్టర్లు భరీర, మోక్షిత మాట్లాడుతూ – "సిపిఆర్‌పై అవగాహన లేకపోవడం వల్ల చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రతి ఒక్కరు ఈ ప్రాణరక్షణ పద్ధతిని నేర్చుకోవడం అత్యవసరం" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిఎం & హెచ్వో డాక్టర్ ఉమా గౌరి మాట్లాడుతూ – "పునర్జన్మ వారోత్సవాల భాగంగా వారం రోజులపాటు కళాశాలలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు వంటి ప్రదేశాల్లో సిపిఆర్ అవగాహన కార్యక్రమాలు చేపడతాము. ఎవరైనా గుండె ఆగిపోవడం వంటి అత్యవసర పరిస్థితుల్లో సిపిఆర్ పద్ధతి ద్వారా ప్రాణాలను రక్షించవచ్చు" అని తెలిపారు. సదస్సులో డాక్టర్లు శ్రవణ్, వినోద్, శోభన ప్రత్యక్ష నమూనాల ద్వారా సిపిఆర్ పద్ధతులను ప్రదర్శించారు. ప్రోగ్రాం అధికారిణి మల్లీశ్వరి మాట్లాడుతూ – "ప్రతి శాఖలోని అధికారులు తమ సిబ్బందికి సిపిఆర్ శిక్షణ ఇవ్వడంలో ముందుండాలి. దీనికి అవసరమైన సహకారం వైద్య ఆరోగ్య శాఖ నుంచి అందిస్తాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గీతా, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ సత్యవతి, డాక్టర్ చంద్రకళ, డాక్టర్ వినోద్, అలాగే వసంత కుమారి (డిప్యుటీ.డెమో) మరియు ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# అప్పారెడ్డిపల్లి జి.పి శివారులో యథేచ్ఛగా అక్రమ వెంచర్

- సర్వేనెంబర్ 117లోని 4 ఎకరాల్లో ఫాంల్యాండ్ పేరుతో హద్దురాళ్ళు పాతించి ప్లాట్ల విక్రయాలు
- డిటిసిపి, హెచ్ఎండిఎ అప్రూవల్ లేకపోగా, కనీసం జి.పికి దరకాస్తు చేయని రియల్టర్లు
- ఫోర్త్‌సిటికి ఆనుకొని, ట్రిబుల్ఆర్ పక్కన రూ.2లక్షల 50వేలకే 242 గజాల ప్లాట్ అంటూ కొనుగోలుదారులను మభ్యపెడుతున్న వైనం
- ప్లాట్లను గుంటల చొప్పున విక్రయాలు జరిపి ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్న రియల్టర్లు
- జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ వెంచర్‌ను తొలగించి రియాల్టర్ల ఆగడాలు నిలువరించాలంటున్న కొనుగోలుదారులు, స్థానికులు


అప్పారెడ్డిపల్లి జి.పి శివారులో ఫాంల్యాండ్ పేరుతో ఏర్పాటుచేసిన అక్రమ వెంచర్


పక్కభూమి రైతులు ఏర్పాటుచేసిన పెన్సింగ్‌తో అక్రమ వెంచర్‌కు దారిలేని వైనం

మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 13): వ్యవసాయభూములను వ్యవసాయేతర భూములుగా మార్చి ప్రభుత్వ నిబంధనల ప్రకారం డిటిసిపి లేఅవుట్ చేయడానికి 10శాతం భూమిని గ్రామపంచాయతి పేరిట రిజిస్ట్రేషన్, 15శాతం భూమిని మోర్టిగేజ్ చేయడంతో పాటు అట్టి లేఅవుట్ చేసిన భూమి ధరను బట్టి గ్రామపంచాయతికి లేఅవుట్ ఫీజు చెల్లించాల్సి వుంటుంది. అదేవిధంగా హెచ్ఎండిఏ లేఅవుట్ అప్రూవ్ చేయడానికి ఇంతకు రెట్టింపు నిబంధనలు ఉండగా హెచ్ఎండిఏ పరిధిలోని రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలం అప్పారెడ్డిపల్లి గ్రామపంచాయతి శివారు సర్వే నెంబర్ 117లోని సుమారు 4ఎకరాల భూమిలో కొందరు రియాల్టర్లు ఇటు జిపికి గాని, అటు ప్రభుత్వానికి గాని ఎలాంటి రుసుము చెల్లించకుండానే యదేచ్ఛగా అక్రమ వెంచర్‌లో మట్టి రోడ్లు వేసి, హద్దురాళ్ళు పాతించి ప్లాట్ల విక్రయాలు జరుపుతున్నట్లు తెలిసింది. ఇట్టి వెంచర్‌కు గతంలో గుడితాండ గ్రామపంచాయతి వైకుంఠధామం వరకు ఉన్న రోడ్డు మినహా వెంచర్ పక్క పొలం రైతులు చుట్టూరా పెన్సింగ్ చేసుకోవడంతో ఈ అక్రమ వెంచర్‌కు కనీసం దారిలేకుండపోయింది. అయినప్పటికి సదరు రియాల్టర్లు మాత్రం ట్రిబుల్ ఆర్ పక్కనే, ఫోర్త్‌సిటికి ఆనుకొని కేవలం 2లక్షల 50వేల రూపాయలకే 242 గజాల ప్లాట్ అంటూ కొనుగోలుదారులను బురిడికొట్టించేందుకు సోషల్‌మీడియా, సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేస్తున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు.

కాగా గుడితాండ కు ఉత్తర దిశలో గుట్టల పక్కన ఈ అక్రమ వెంచర్‌ను ఏర్పాటుచేసి సుమారు నెలరోజులు గడుస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయం. అంతేగాకుండ ఫాంల్యాండ్ పేరుతో తక్కువధరకే ప్లాట్లు అంటూ కొనుగోలుదారులను ఆకర్షిస్తున్న రియాల్టర్లు తాము విక్రయించిన ప్లాట్లను స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మాత్రం వ్యవసాయ భూమిగానే చూపుతూ కొనుగోలుదారులకు గుంటలల్లో రిజిస్ట్రేషన్ చేయిస్తున్నట్లు సమాచారం. అదేవిధంగా ఈ వెంచర్ క్కభూమి రైతులు పెన్సింగ్ చేయడంతో కనీసం రాకపోకలు సాగించడానికి వీలులేకుండ పోయింది. అదేవిధంగా ఈ వెంచర్‌కు మూడు వైపులా అటవిశాఖ భూములు ఉండగా అట్టి భూములు కూడ ఆక్రమణలకు గురై ఉండవచ్చనే అనుమానాలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నవి. డిటిసిపి అనుమతులు, హెచ్ఎండిఏ అప్రూవల్ లేకుండ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటుచేసిన ఈ వెంచర్‌తో ప్రభుత్వానికి, స్థానిక గ్రామ పంచాయతికి దక్కాల్సిన ఆదాయానికి గండిపడడంతో పాటు ఈ అక్రమ వెంచర్‌లో ప్లాట్లు కొన్నవారు సైతం మోసపోవడం జరుగుతుంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవచూపి అప్పారెడ్డిపల్లి గ్రామపంచాయతి శివారులో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటుచేసిన అక్రమ వెంచర్‌ను తొలగింపజేసి అటవిశాఖ భూములు ఆక్రమణలకు గురికాకుండ, కొనుగోలుదారులు మోసపోకుండ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## రియల్టర్లకు నోటిసులివ్వాలని పంచాయతి కార్యదర్శికి చెప్పాం



వేజన్న, ఎంపిఓ, ఇంచార్జ్ ఎంపిడిఓ - మాడ్గుల

మాడ్గుల మండలం అప్పారెడ్డిపల్లి గ్రామ పంచాయతిలోని సర్వే నెంబర్ 117లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వెంచర్ ఏర్పాటుచేసిన రియాల్టర్లకు వెంటనే నోటీసులు ఇవ్వాలని పంచాయతి కార్యదర్శికి చెప్పడం జరిగింది. సదరు రియాల్టర్లు తమవద్ద ఉన్న ఆధారాలు, ప్రభుత్వ అనుమతులు చూపకపోతే వెంటనే అట్టి వెంచర్‌లోని హద్దురాళ్ళను తొలగింపజేసి తదుపరి చర్యలకు ఉన్నతాధికారులకు నివేదిస్తాం.అప్పారెడ్డిపల్లి గ్రామపంచాయతి శివారు 117 సర్వే నెంబర్‌లో ఎలాంటి ఫాంల్యాండ్‌కు గాని, వెంచర్ ఏర్పాటుకు గాని అనుమతించలేదు. కొనుగోలుదారులు కూడ తాము కొంటున్న స్థలం, భూములకు సంబంధించి సమగ్రంగా విచారించి, డిటిసిపి, హెచ్ఎండిఏ అప్రూవల్ ఉందా లేదా అన్నది పరిశీలించాకే కొనుగోళ్ళు చేయాలి.

## రియల్టర్‌కు నోటీసులిచ్చి అక్రమ వెంచర్‌ను తొలగిస్తాం



వినోద్, పంచాయతి కార్యదర్శి- అప్పారెడ్డిపల్లి

అప్పారెడ్డిపల్లి గ్రామపంచాయతి సర్వే నెంబర్ 117లో గుడితాండ సమీపంలో అక్రమ వెంచర్ ఏర్పాటుచేసినట్లు ఈరోజే తెలిసింది. మంగళవారం అట్టి వెంచర్‌ను సందర్శించి ప్రభుత్వ అనుమతుల గురించి వెంచర్ నిర్వాహకులకు నోటీసులు జారీచేస్తాం. సరైన ఆధారాలు లేకపోతే ఉన్నతాధికారులకు నివేదించి వెంచర్‌లోని హద్దురాళ్ళను తొలగిస్తాం.


అక్రమ వెంచర్‌లో ఏర్పాటుచేసిన హద్దురాళ్ళు, రోడ్లు

# వాయు కాలుష్య కేంద్రంగా కొత్తూర్ మున్సిపల్ డంపింగ్ యార్డ్

- రహదారి పక్కన కుప్పలుకుప్పలుగా పడవేస్తున్న చెత్త దుర్వాసనతో అల్లాడుతున్న స్థానికులు, వాహనదారులు
- తడి, పొడి చెత్తలను వేరు వేరుగా పడవేయాల్సి వుండగా కొత్తూర్ మున్సిపల్ డంపింగ్‌యార్డ్‌లో రెండింటిని ఒకచోటనే పడవేయడంతో దుర్గంధభరితంగా మారుతున్న వైనం
- డంప్ యార్డు చెత్తలో రబ్బరు, ప్లాస్టిక్, థర్మకోల్, ఫైబర్ తదితరాలను తిని ప్రాణాలు కోల్పోతున్న మూగజీవాలు
- మున్సిపల్ అధికారులు స్పందించి డంపింగ్‌యార్డ్‌లో కాలుష్యం వెదజల్లకుండ చర్యలు చేపట్టాలంటున్న స్థానికులు



కొత్తూర్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 13): ప్రజారోగ్యాన్ని కాంక్షించి ప్రభుత్వాలు కోట్ల రూపాయల నిధులు వెచ్చించి ఇండ్ల నుండి తడి, పొడి చెత్తగా సేకరించిన వ్యర్ధాలను పడేసేందుకు డంపింగ్‌యార్డ్‌లు నిర్మించగా కొత్తూరు మున్సిపాలిటీ అధికారుల పట్టింపులేనితనం, ఉదాసీనత మూలంగా స్థానిక డంపింగ్‌యార్డ్ తీవ్ర దుర్వాసనతో పాటు విపరీతమైన పొగ అలుముకొంటూ వాయు కాలుష్య కేంద్రంగా మారింది. దీంతో ఈ డంపింగ్‌యార్డ్ పక్కనుండి రాకపోకలు సాగించే పాదచారులు మొదలు వాహనదారుల వరకు ముక్కు బిగబట్టి రాకపోకలు సాగించాల్సి వస్తున్నదని స్థానికులు వాపోతున్నారు. అదేవిధంగా ఈ డంపింగ్‌యార్డ్‌లో చెలరేగిన మంటలు నిత్యాగ్నిహోత్రంలా మండుతూ కాలుష్య కుంపటిగా తయారైంది. రహాదారిపై నిత్యం ప్రయాణించే డంపింగ్‌యార్డ్ నుంచి వచ్చే మంటలు పొగ నుండి వాహనదారులు కాసేపు ఆగి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రజారోగ్యాలకు హానికరంగా మారిన వాయు కాలుష్యంపై నియంత్రణ కరువైందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక పురపాలక సంఘం పరిధిలోని డంపింగ్ యార్డులో పేరుకుపోయిన చెత్తా చెదారం, ఇతర వ్యర్ధాలు గుట్టలు, గుట్టలుగా పడి ఉండగా గతకొంత కాలంగా కాలుతున్న ఈ వ్యర్ధాల నుండి దట్టమైన పొగలు వెలువడుతూ వాయు కాలుష్య ఉత్పత్తి కేంద్రంగా స్థానిక డంపింగ్ యార్డు మారింది. వాస్తవానికి ఇళ్ల నుంచి సేకరించిన వ్యర్ధాలను తడి, పొడి చెత్తగా వేరు చేయడంతోపాటు అందులోని ప్లాస్టిక్, ఇతర వ్యర్ధాలను కూడా వేరు చేయాలి. ఇలా వేరు చేసిన తడి చెత్తను కంపోస్ట్ కింద మార్చాలి. కానీ స్థానికంగా ఆ పని జరగడం లేదన్న ఆరోపణలున్నాయి. ఇక్కడి డంప్ యార్డు చెత్తలో రబ్బరు, ప్లాస్టిక్, థర్మకోల్, ఫైబర్ మొదలైన పనికిరాని వస్తువులను వేరు చేయడం లేదంటున్నారు. దీంతో ఈ డంపింగ్‌యార్డ్‌లోకి ఆవులు, కుక్కలు, ఇతర మూగజీవాలు చేసి ఆయా వ్యర్ధాలను తినడంతో ప్రాణాలు కోల్పోయిన ఘటనలున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా కొత్తూర్ మున్సిపల్ అధికారులు స్పందించి డంపింగ్‌యార్డ్‌లో కాలుష్యం వెదజల్లకుండ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## సిపిఎం పార్టీలో చేరిన బిఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలు



యాచారం, మేజర్ న్యూస్ (అక్టోబర్ 13): యాచారం మండల కేంద్రం లోని ధర్మన్న గూడ గ్రామ బి ఆర్ ఎస్, కాంగ్రెస్ పార్టీల కార్యకర్తలు సోమవారం సీపీఎం తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఇబ్రహీం పట్నం పాషా,నరహరి స్మారక కేంద్రంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, సిపిఎం పార్టీ యాచారం మండల కార్యదర్శి ఆలంపల్లి నర్సింహా, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య ఆధ్వర్యంలో ధర్మన్న గూడ కాంగ్రెస్, బి ఆర్ ఎస్ కార్యకర్తలకు సిపిఎం కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీ లో చేరిన కార్యకర్తలు మాట్లాడుతూ... తిరిగి తమ గూటికే చేరుకున్నాం అని, తమ మాతృ సంస్థ సిపిఎంనే అని గుర్తు చేసుకున్నారు, మళ్ళి పార్టీలో చేరడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. జె ఆనంద్, ఎం మధు, ఎం నర్సింహ, అర్గే నర్సింహ, ఎం యాదయ్య, నీళ్ల నర్సింహా సిపిఎం కండువాలు ధరించి పార్టీలో చేరారు. అనంతరం సిపిఎం నాయకులు మాట్లాడుతూ... నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే పార్టీ తమదని, పేద ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటామని, నేటికీ విద్య, వైద్యం, సంక్షేమంలో వెనుకబడే ఉన్నామని తెలిపారు. ప్రభుత్వాలు మారుతున్నాయి, పేద ప్రజల బతుకులు అక్కడే ఎందుకున్నాయో ప్రతి ఒక్కరు ఆలోచించే సమయం ఆసన్నమైందని, ప్రజలు గమనించాలి అని అన్నారు. ధర్మన్న గూడ బి ఆర్ ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలు సిపిఎం పార్టీలో చేరడం చాలా సంతోష విషయం అన్నారు. ఇతర పార్టీలకు, తమకు తేడా ఏంటో తెలుసుకొని పార్టీలో చేరిన వీరి లాగానే అందరు ఆలోచించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో యాచారం మండల కార్యదర్శి వర్గ సభ్యులు జంగయ్య,చందు, మండల నాయకులు బాల్ రాజ్, మండల మాజీ వైస్ ప్రసిడెంట్ ఎం శ్రీమన్నారాయణ, తావు నాయక్, జంగయ్య, శాఖ కార్య దర్శి పి రమేష్, రాములు, గోపాలకృష్ణ, శ్రీశైలం,కోటయ్య,హన్మంతు, నందిశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# "రెండు చుక్కలు - చిన్నారి ఆరోగ్యానికి బలమైన కవచం : మాజీ చైర్మన్ చంద్రారెడ్డి

**● దేశం పోలియో రహితంగా మారాలంటే ప్రతి తల్లిదండ్రి చైతన్యంగా ముందుకు రావాలని మాజీ చైర్మన్ చంద్రారెడ్డి పిలుపునిచ్చారు. రాంపల్లిలో జరిగిన పల్స్ పోలియో కార్యక్రమంలో చిన్నారులకు స్వయంగా చుక్కలు వేసి, ప్రజల్లో అవగాహన కల్పించారు**





**కీసర,మేజర్ న్యూస్ (అక్టోబర్, 12):**
నాగారం మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అదే విధంగా రాంపల్లి చౌరస్తా, సత్యనారాయణ కాలనీ ప్రాంతాల్లో కూడా ఈ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు మాది రెడ్డి వెంకట్ రెడ్డి, అనంతరెడ్డి, అన్నము రాజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. వారు చిన్నారులకు స్వయంగా పల్స్ పోలియో చుక్కలు వేసి, కార్యక్రమానికి శుభారంభం చేశారు. ఈ సందర్భంగా మాజీ చైర్మన్ చంద్రారెడ్డి మాట్లాడుతూ, "రెండు చుక్కలు చిన్నారి ఆరోగ్యానికి బలమైన కవచం. దేశం పోలియో రహితంగా మారాలంటే ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి. ఇది కేవలం బాధ్యత కాదు, ఒక సేవ" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు. రెండు చుక్కలతో చిన్నారుల నవ్వులు పూయడంతో వాతావరణం ఆనందభరితంగా మారింది.

# సమాచార హక్కు వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహణ




**కీసర, అక్టోబర్ 13 (మేజర్ న్యూస్):** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని మారుతి గార్డెన్ ప్రాంగణంలో సోమవారం రోజున సమాచార హక్కు చట్టానికి సంబంధించి వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించ బడ్డాయి. మున్సిపల్ కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి పలువురు అధికారులు, ఉద్యోగులు, పట్టణ ప్రజలు హాజర య్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ –"సమాచార హక్కు చట్టం అనేది ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే శక్తివంతమైన సాధనం. ప్రభుత్వ కార్యక్రమాలు, పాలనపై ప్రజలకు పూర్తి సమాచా రం అందించే అవకాశం ఈ చట్టం ద్వారా లభిస్తోంది. పారదర్శక పాలనను సాధించేందుకు ప్రతి పౌరుడు ఈ హక్కును వినియోగించుకోవాలి," అని ఆయన తెలిపారు. అనంతరం అధికారుల మధ్య చర్చా వేదిక ఏర్పాటు చేయగా, ప్రజల్లో సమాచార హక్కు చైతన్యాన్ని పెంపొందించేందుకు చేపట్టాల్సిన చర్యలపై అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. పౌరులతో ప్రత్యక్షంగా చర్చించి, వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ మేనేజర్ నారాయణ రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంతోష్ కుమార్, రెవెన్యూ ఆఫీసర్ బి. నాగేశ్వర రావు, బి. సురేష్ రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సాయి రాజ్, సానిటరీ ఇన్స్పెక్టర్ ఎ. బాబు, ఎంవిరాన్మెంటల్ ఇంజనీర్ బి. శ్రవణ్ కుమార్, సిసి ఆర్. నిఖిలేశ్వర్, అన్ని వార్డుల వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, పట్టణ ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా సమాచార హక్కు చట్టంపై పాంఫ్లెట్లు పంపిణీ చేయడంతో పాటు, హెల్ప్‌లైన్ నంబర్లు, అప్లికేషన్ ప్రక్రియలపై ప్రజలకు అవగాహన కల్పించబడింది.
కార్యక్రమం స్ఫూర్తిదాయకంగా ముగిసిందని కమిషనర్ తెలిపారు.

# క్రీడలతో శారీరక, మానసిక ఆరోగ్యం సొంతం...

**● నేటి తరం జీవన శైలికి క్రీడలు ఎంతో అవసరం**
**● కార్ల్ అకాడమీ నిర్వాహకులు మూలే మధుసూదన్, అవినాష్ రెడ్డి**




**మేడిపల్లి,మేజర్ న్యూస్ (అక్టోబర్ 13):** క్రీడలతో శారీరక, మానసిక ఆరోగ్యం సొంతమవుతుందని, నేటి తరం జీవన శైలికి క్రీడలు ఎంతగానో ఉపయోగ పడుతాయని, నిర్వాహకులు మూలే మధుసూదన్, అవినాష్ రెడ్డిలు అన్నారు. ఈ మేరకు 25 వ డివిజన్ పరిధిలోని కార్ల్ బ్యాడ్మింటన్ అకాడమీలో అంతర్గత పోటీలను నిర్వహించగా క్రీడాకారులు ఉత్సాహభరితంగా పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్‌లో ప్రొఫెషనల్ టీమ్, అడ్వాన్స్డ్ టీమ్‌లుగా రెండు విభాగాలలో పోటాపోటీగా మ్యాచ్‌లు జరిగాయి. ప్రొఫెషనల్ టీమ్ విజేతలుగా రాకేష్, శశాంక్, రన్నర్స్‌గా సాదిక్, తేజ ఉత్తమ క్రీడాకారునిగా నవీన్‌లు నిలువగా అడ్వాన్స్డ్ బ్యాచ్ విజేతలు ఈశ్వర్, వేణు రన్నర్స్,నరేష్ & జయదేవ్ ఉత్తమ క్రీడాకారునిగా కృష్ణనిలిచారాని నిర్వాహకులు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటి తరం ఉరుకుల పరుగుల యాంత్రిక జీవనంలో క్రీడలు ఎంతగానో ఉపకరిస్తాయని, నేటి సమాజంలో అనేక మంది అసాధారణ జీవన శైలితో ఊబకాయం, అధిక బరువు సమస్యలతో పాటు మానసిక ఒత్తిడిలతో సహజీవనం చేస్తున్నారని వాటిని దూరం చేసేందుకు క్రీడలు ఎంతగానో ఉపకరిస్తాయని అన్నారు. ప్రతి రోజు కనీసం 45 నిమిషాల నుండి ఒక గంట వ్యాయామం చేయాలనీ అన్నారు.

# అక్రమ ఇసుక రవాణాను అరికట్టండి సారూ...

**● జిల్లా అదనపు ఎస్పి రాములు నాయక్‌కు మహంతిపూర్ గ్రామస్తుల వినతి**

**వికారాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 13):** తమ గ్రామంలో జరుగుతున్న అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని కోరుతూ వికారాబాద్ జిల్లా బొంరాస్ పేట్ మండలం మహంతిపూర్ గ్రామస్థులు వికారాబాద్ జిల్లా అదనపు ఎస్పి రాములు నాయక్‌ను కోరారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సోమవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయానికి విచ్చేసి అదనపు ఎస్పి కి వినతి పత్రం అందజేశారు. తమ గ్రామంలో అక్రమంగా ఇసుక రవాణా జరుగుతుందని, ఈ విషయం ఇది వరకు బొంరాస్ పేట్ తహసీల్దార్,పరిగి డీఎస్పీ,కొడంగల్ సీఐ, బొంరాస్ పేట్ ఎస్ఐ లకు ఫిర్యాదు చేసిన ఎవరూ పట్టించుకోవడం లేదని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఇసుకను అక్రమంగా అర్ధరాత్రి,పట్టపగలు అనే తేడా లేకుండా టిప్పర్లతో,ట్రాక్టార్లలో జెసిబిలతో నింపి బయటికి తరలిస్తున్నారని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు, యువకులు అక్రమ ఇసుక రవాణాను అడ్డుకుంటే స్థానిక ఎస్ఐ వారిని పోలీస్ స్టేషన్ కు పిలిచి బెదిరిస్తున్నారని వినతి పత్రంలో గ్రామస్తులు పేర్కొన్నారు. అంతే కాకుండా ఎవరూ పోటోలు, వీడియోలు తీసిన మీ పై కేసులు నమోదు చేస్తామని ఎస్సై బెదిరిస్తున్నారని తెలిపారు. ఇసుకను తొడడం వల్ల మా బోరు,బావుల్లో నీరు అడుగు అంటి పోతుందని గ్రామస్తులు వినతి పత్రం లో పేర్కొన్నారు. మేమంతా వ్యవసాయం మీద ఆధారపడి బతుకుతామని, మా గ్రామస్తుల బాధను అర్దం చేసుకుని మా గ్రామంలో జరుగుతున్న అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని వారు వినతిపత్రంలో కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో గ్రామస్తులు కిష్టయ్య, గోపాల్, ఆనంద్, భాస్కర్, కృష్ణయ్య,రాములు, బాలయ్య, లాలయ్య, శివకుమార్, తదితరులు ఉన్నారు.

# నిరుపేద కుటుంబానికి అండగా ఉంటాం...

**పిఎన్ పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్**



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న రాఘవేందర్ గౌడ్

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 13)**
నిరుపేద కుటుంబానికి అండగా ఉంటామని పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ పేర్కొన్నారు. కుల్కచర్ల మండల పరిధిలో ఘనపూర్ గ్రామానికి చెందిన గజ్జి వెంకటయ్య ఇటీవలే గుండెపోటుతో మృతి చెందాడు. సోమవారం రాఘవేందర్ గౌడ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి మృతుని ఇద్దరు కుమారులకు రవీంద్రభారతి పాఠశాలలో ఉచితంగా విద్యతో పాటు అవసరమైన సదుపాయాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఆపత్కాలంలో నిరుపేద కుటుంబాలను ఆదుకునేందుకు పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గజ్జి రాముల సెట్, చెన్నయ్య, బాలయ్య, మాసయ్య, బాలచందర్, కేశవులు, మల్లేష్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 13):** కొడంగల్ పట్టణంలోని శ్రీ బాలాజీ కేజీ ఉన్నత పాఠశాలలో 1995-96 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. స్థానిక మంజునాథ ఫంక్షన్ హాలులో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో దాదాపు 29 ఏళ్ల తర్వాత అందరూ ఒకే వేదికపై వచ్చి గత మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఉద్యోగ, వ్యాపారరీత్యా ఎక్కడెక్కడో స్థిరపడిన వారు కూడా కలవడంతో ఒకరిని ఒకరు ఆత్మీయ పలకరింపుతో ఆలింగనం చేసుకున్నారు. అప్పట్లో విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులు అనసూయ, పద్మ, షాహేదాబేగం, శరత్‌కళ, నారాయణను పూలమాలలు, శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# ఎట్టకేలకు తాండూరు బైపాస్ రోడ్డుకు మోక్షం



- 108 కోట్ల నిధులు విడుదల చేసిన ప్రభుత్వం.
- జీవో 130ను విడుదల చేసిన సర్కార్.
- 78 కోట్ల నుంచి 108 కోట్లకు పెంచిన ప్రభుత్వం.
- తాండూరు ఎమెల్యే మనోహర్ రెడ్డి ప్రత్యేక కృషి,పట్టుదలతో బైపాస్ రోడ్డుకు మోక్షం.

**తాండూరు మేజర్ న్యూస్(అక్టోబర్ 13):** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణ సమీపంలోని నిర్మాణంలో ఉన్న బైపాస్ రోడ్డుకు ఎట్టకేలకు మోక్షం లభించింది.ఈ మేరకు బైపాస్ రోడ్డుకు 108 కోట్ల నిధులు విడుదల చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం సోమవారం నాడు విడుదల చేసిన జీవో నంబర్ 130 ద్వారా పేర్కొంది. ఈ బైపాస్ రోడ్డు నిర్మాణంలో భాగంగా 78 కోట్ల నుంచి 108 కోట్లకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.బైపాస్ రోడ్డు అసంపూర్తి పనుల తోపాటు భూ నిర్వచితులకు నష్టపరిహారం చెల్లించేం దుకు ఈ నిధులను విడుదల చేసింది.గతంలో 17 కోట్ల 40 లక్షలు ఉండగా ఇప్పుడు అదనంగా 25 కోట్ల 13 లక్షలు పెంచింది.భూ నిర్వచితులకు మొ త్తం 42 కోట్ల 53 లక్షల రూపాయలు కేటాయిం చింది. నాన్ అగ్రికల్చర్ భూమికి గజానికి ఆరు వేలు ఇవ్వగా, అగ్రికల్చర్ భూమికి ఎకరానికి 21 లక్షల రూపాయలు చెల్లించనుంది. ఈ బైపాస్ రోడ్డు కొన్నేళ్ల నుంచి అసంతృప్తిగా మిగిలిపోవ డంతో వాహన దారులు,ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారు. ఎట్టకేలకు తాండూరు ఎమెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మరో అడుగు ముందుకు వేసి ఎంతో పట్టుదలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో విన్నవిం చుకొని నిధుల మంజూరు సాధించారు,దీంతోప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి "శభాష్" అంటూ పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# సక్రమంగా వరి ధాన్యం కొనుగులు చేయాలి

- అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలి
- సమస్యలు తలెత్తకుండా జగ్రత్త వహించాలి
- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 13)**ః ఖరీఫ్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సక్రమంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తెలిపారు. సోమవారం అదనపు కలెక్టర్ చాంబర్ లో 2025-2026, ఖరీఫ్ సీజన్లో ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల ఏర్పాటు నిర్వహణ కోసం సంబంధిత అధికారులతో వరి కొనుగోలు సన్నాహక సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... రానున్న ఖరీఫ్ సీజన్లో ముందస్తు ప్రణాళిక ప్రకారం జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల ఏర్పాటు నిర్వహణ సంబంధిత అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో కలిసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులందరూ టార్పాలిన్ కవర్లు ఎక్కువగా ఉంచుకోవాలన్నారు. ఐకెపి,ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీలు, తదితర సంస్థల ద్వారా కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ, అందుకోసం జిల్లా స్థాయి దాన్యం కొనుగోళ్ల కేంద్రాల కమిటీ ద్వారా ప్రభుత్వం సూచించిన ప్రకారం ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. ధాన్యం సేకరణ వివరాలను వ్యవసాయ శాఖ ద్వార స్వీకరించి కేంద్రాలకు వచ్చే దాన్యం పూర్తి వివరాలు డాటా ఎంట్రీలో పొందుపరచాలన్నారు. కొనుగోలు రవాణా, డ్రై మిషన్,ప్యాడి క్లీనర్స్, వేయింగ్ మిషన్స్, 17% మాయిశ్చరైజ్ ఉండాలని ఆటోమేటిక్ జాలి మిషన్లు, ముందస్తుగా సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. జిల్లాకు రెండు చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలనీ,అవీ రావులపల్లి, కోతుల పూర్ లలో చెక్ పోస్టులు ఉన్నాయని, ఈ చెక్ పోస్టులలో నిరంతర తనిఖీ ఉండాలని, వేరే రాష్ట్రానికి సంబంధించిన ధాన్యం రాష్ట్రానికి రాకుండా నిఘా ఏర్పాటు చేయాలన్నారు. కేంద్రాలలో గన్ని సంచులు, అవసరానికి అనుగుణంగా ముందస్తుగా సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు సెంటర్లో కనీస వసతులైన మంచినీరు, టెంట్, ఫస్ట్ ఎయిడ్ కిట్స్ అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. ప్యాడి సెంటర్లను శుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. ట్యాబ్ ఎంట్రీ ప్రతిరోజు చేయాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే రైస్ మిల్లులకు పంపే విధంగా ప్రణాళిక ప్రకారం లారీలను, హమాలీలను సిద్ధంగా ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలని, కొనుగోళ్లకు సంబంధించి దాన్యం డబ్బులను రైతుల ఖాతాలలో వెంటనే జమ అయ్యేందుకు చర్యలు తీసుకోవాలని, కేంద్రాలలో నిబంధనల ప్రకారం అన్ని సౌకర్యాలు కల్పించడం కోసం అన్ని శాఖల సమన్వయంతో ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ శ్రీనివాస్,అడిషనల్ ఎస్పి రాము నాయక్, సివిల్ సప్లయ్ సుదర్శన్, డిసిఓ నాగార్జున, పౌర సరఫరాల సంస్థ మేనేజర్ మోహన్ కృష్ణ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 56 ఫిర్యాదులు



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 13)**ః ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. సోమవారము సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 56 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుదీర్, ట్రైనీ కలెక్టర్ హార్స్ చౌదరి, డి ఆర్ ఓ మంగ్లీ లాల్, ఆర్ డి ఓ వాసు చంద్ర లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. పెన్షన్, వ్యవసాయం, గృహనిర్మాణ శాఖ, భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులు వచ్చాయని, అట్టి ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచ కుండా ఎప్పటికప్పుడున జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్లను సరి చేయండి సార్ - ప్రజా వాణీలో రైతుల పిర్యాదు




**పెద్దేముల్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 13)**ః పెద్దేముల్ మండల కేంద్రంలో ప్రమాద కరంగా ఉన్న 11 కెవి విద్యుత్ వైర్లను బాగుచేయాలంటు సోమవారం మండల కేంద్రంలో జరుగు ప్రజా వాణీ కార్యక్రమంలో పెద్దేముల్ రైతులు వినతి పత్రం అందచేశారు. వ్యవసాయ పనులకు, పశువులకు ప్రమాదకరంగా ఉందని వారు పేర్కోన్నారు.తక్షణమే సంబందిత అధికారులు వాటిని పైకి లేపి మరమ్మత్తులు చేయాలని రైతులు పూరుగూర్తి నర్సిరెడ్డి, ఎండీ సత్తార్ ఖాన్, ఎండీ సర్ధార్ ఖాన్తో పాటు పలువురు రైతులు కోరారు. లక్షల రుపాయలు ఖర్చు పెట్టి పంటలు సాగచేసిన తరువాత వాటిని విక్రయాలు చేసే సమయంలో కరెంటు వైర్లు తాగి పంటలు పాడవుతు న్నాయని, వెంటనే బాగుచేయాలని కోరారు.ప్రజా వాణీ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్, ఇన్చార్జీ ఎంపీడీఓ రతన్సింగ్, మండల విద్యాధికారి నర్సింగ్రావు, ఉపాధి ఏపిఓ నర్సిములుతో పాటు తదితరులు పాల్గోన్నారు.

# ప్రజావాణిలో స్వీకరించిన సమస్యలను త్వరగా పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి



విజ్ఞప్తులను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

**రంగారెడ్డి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 13) :** ప్రజావాణిలో వచ్చిన సమస్యలను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణిలో ఆయన ప్రజల నుంచి విజ్ఞప్తులను స్వీకరించారు. ఆర్జీలను పెండింగ్లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన చేసి పరిష్కరించాలని తెలిపారు.మొత్తం 44 ఫిర్యాదులు వచ్చాయని, అందులో రెవెన్యూశాఖకు సంబంధించి 15, ఇతర శాఖలకు సంబంధించి 33 ఫిర్యాదులు ఉన్నట్లు ఆయన తెలిపారు. ప్రజావాణిలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# చిన్నారులకు పోలియో చుక్కలు తప్పనిసరి జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి



చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

**రంగారెడ్డి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 13) :** ఆరోగ్యవంతమైన జీవితానికి చిన్నారులకు పోలియో చుక్కలు తప్పనిసిరిగా వేయించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్లో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్స్పోలియో కార్యక్రమం విజయవతం చేయాలని సూచించారు. 12వ తేదిన చుక్కల మందు ప్రారంభించడం జరిగిందని, మిగిలిపోయిన చిన్నారులకు ఇంటింటికి తిరిగి చుక్కలు వేయాలని సూచించారు. రెండు రోజుల్లో వంద శాతం పోలియో చుక్కలు వేయడం జరిగిందని జిల్లా వైద్యాధికారి కె. లలితాదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యారోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎరువుల కొరత లేకుండా చూడాలి జిల్లా కలెకర్ సి. నారాయణరెడ్డి



మాట్లాడుతున్న కలెక్టర్ నారాయణరెడ్డి

**రంగారెడ్డి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 13) :** జిల్లాలో ఎరువుల కొరత లేకుండా చూడాలని, రైతులందరికి ఎరువులు అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పత్తికొనుగోలు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సరిపడా గన్నీ బ్యాగులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లకు విడతల వారీగా పేమెంట అయ్యేలా చూడాలని తెలిపారు. స్థానిక ఎన్నికలకు కోడ్కు ముందుకు వచ్చిన జాబితా ప్రకారం ఇండ్ల గ్రౌండింగ్ చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాల అర్హులకు అందేలా చూడాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, సూపరిండెంట్లు పాల్గొన్నారు.

# గుండ్ల పోచంపల్లిలో ఆరోగ్య భారత్ హాస్పిటల్ ప్రారంభం

● పేదవారికి నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం

● ఎంపీ ఈటల రాజేందర్




**మేడ్చల్, మేజర్ న్యూస్, (అక్టోబర్, 13) :** గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించిన ఆరోగ్య భారత్ హాస్పిటల్ ను మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్, నిజామాబాద్ ఎంపీ అరవింద్, ట్రస్ట్ చైర్మన్ డా. రాఘువేందర్ రావు, డా. హేమా రెడ్డి సంయుక్తంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ, “గుండ్ల పోచంపల్లిలో ఆరోగ్య భారత్ హాస్పిటల్ ప్రారంభించడం ఎంతో శుభపరిణామం. పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటు ధరల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో డా. రాఘువేందర్ రావు, డా. హేమా రెడ్డి, డా. రఘు, డా. ప్రతిష్ మరియు అనేక మంది వైద్యులు గత 23 సంవత్సరాలుగా నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా విశిష్ట సేవలు అందిస్తున్నారు,” అని పేర్కొన్నారు.

అతను కొనసాగిస్తూ, “ఆరోగ్య సేవలు ధనవంతులకే పరిమితం కాకుండా, ప్రతి సాధారణ కుటుంబానికీ చేరేలా చేయాలన్న తపనతో ట్రస్ట్ ఈ హాస్పిటల్‌ను ప్రారంభించింది. ఈ ప్రాంత ప్రజలు కూడా ఈ ఆస్పత్రి ద్వారా తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్య సేవలు పొందే అవకాశం కలుగుతుంది. సమాజానికి అంకితభావంతో సేవ చేస్తున్న వైద్యులు ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను,” అని ఎంపీ తెలిపారు. ట్రస్ట్ స్థాపకులు డా. రాఘువేందర్ రావు, డా. హేమా రెడ్డి మాట్లాడుతూ, “మా ప్రధాన ధ్యేయం వైద్యం ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండేలా చేయడం. పేద, మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి కుటుంబాలకు నాణ్యమైన వైద్య సేవలను తక్కువ ఖర్చుతో అందించడమే మా లక్ష్యం. అన్ని రకాల శస్త్రచికిత్సలు కేవలం 50 శాతం వ్యయంతో అందిస్తున్నాము,” అని వివరించారు.

ఈ కార్యక్రమంలో డా.రఘు, డా. ప్రతిష్, డా. భరత్, డా.శ్రీనివాస్, డా.అశోక్, డా. సత్య, డా. నవీన్, డా.కవిత, డా.శిల్ప, మున్సిపల్ చైర్మన్ బాలయ్య, వైస్ చైర్మన్ రమేష్, కౌన్సిలర్లు, ట్రస్ట్ సభ్యులు, వైద్య సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు తక్షణం ప్రారంభించాలి

● కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర

● రైతులకు సౌకర్యవంతమైన ఏర్పాట్లు చేయాలి

● జిల్లా అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్, (అక్టోబర్, 13):** రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను తక్షణం ప్రారంభించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్, సీనియర్ ఐపీఎస్ అధికారి స్టీఫెన్ రవీంద్ర జిల్లా స్థాయి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఆయన సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, ప్రతి జిల్లాలో ధాన్యం కొనుగోలు సీజన్‌కు సంబంధించి తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ – “రైతులు సౌకర్యంగా ధాన్యం విక్రయించగల వాతావరణం కల్పించాలి. ప్రతి కొనుగోలు కేంద్రంలో తూకాల పరికరాలు, రక్షణ చర్యలు, తగిన సిబ్బంది, మరియు వర్షానికి అవసరమైన సదుపాయాలు ఉండేలా ముందస్తుగా ఏర్పాట్లు పూర్తి చేయాలి” అని తెలిపారు.

అలాగే ధాన్యం తరలింపు, నిల్వ, సురక్షిత రవాణా అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, కేంద్రాల ఏర్పాటుపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఆయన ఆదేశించారు. రైతులకు కొనుగోలు కేంద్రాల స్థానం, సమయాలపై పూర్తి సమాచారం అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు.




మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ (పౌరసరఫరాలు) డి. విజయేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఆయన ఆధ్వర్యంలో జిల్లా పౌరసరఫరాల మేనేజర్ ఎల్. సుగుణ బాయి, జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వ్యవసాయ విస్తరణ అధికారి చంద్రకళ, జిల్లా కోఆపరేటివ్ అధికారి వెంకట్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ – “జిల్లాలో రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా, సమయానికి ధాన్యం కొనుగోలు జరిగేలా అన్ని శాఖల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నాం. కేంద్రాల వద్ద పారదర్శక వ్యవస్థ ఉండేలా పర్యవేక్షణ కొనసాగుతుంది” అని తెలిపారు.

# తాండూరు సెగ్మెంట్‌లో అభివృద్ధి పనులను వేగవంతంగా సాగించాలి...

● వెంటనే పత్తి, వడ్ల. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

● రైతులకు ఇబ్బందులు రాకుండా చూడాలి ● కలెక్టర్‌తో పలు సమస్యలు చర్చించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**తాండూరు,మేజర్‌న్యూస్(అక్టోబర్13):** తాండూరు నియోజకవర్గంలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనుల్లో వేగవంతం పెంచి, రైతులకు,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా వివిధ సమస్య లను వెంటనే పరిష్కరించాలని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కేంద్రమైన వికారాబాద్‌లోని కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నాడు ఎమ్మెల్యే బుయ్యని కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను కలిసి పలు సమస్యలపై చర్చించారు. ముఖ్యంగా రైతులకు ఇబ్బందులు కలుగకుండా సకాలంలో పత్తి, వడ్ల, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి అని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి లబ్ధిదారులకు ఇబ్బంది కలుగకుండా ఇసుక పర్మిషన్స్ ఇవ్వాలి అని కోరారు.అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తి అయ్యే విదంగా చర్యలు చేపట్టాలి అని అన్నారు.

తాండూరు నియోజకవర్గం కు మంజూరైనా సబ్ స్టేషన్‌ల నిర్మాణాలు వెంటనే పూర్తి చేసే విదంగా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలి అని తెలిపారు. వివిధ రోడ్ల నిర్మాణాలలో కూడా పనుల్లో వేగవంతం పెంచాలి అని పేర్కొన్నారు.అలాగే తాండూరు నియోజక వర్గంకు సంబందించిన వివిధ సమస్య లపై కూడా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కలెక్టర్ జైన్‌తో చర్చించారు. ఎమ్మెల్యే బుయ్యని వెంట కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధారా సింగ్, సీనియర్ నేత ఉత్తమ్ చందు, తదితరులు ఉన్నారు.


కలెక్టర్‌తో చర్చిస్తున్న ఎమ్మెల్యే బుయ్యని.

# శ్రీనివాస్ ముదిరాజ్‌కు మార్కెట్ కమిటి చైర్మన్ పదవి..!

● రెండు సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న వికారాబాద్ మార్కెట్ కమిటి చైర్మన్ ● ఎట్టకేలకు శ్రీనివాస్ ముదిరాజ్‌కు దక్కిన చైర్మన్ కుర్చి

● త్వరలో ప్రమాణ స్వీకారం చేసే అవకాశం


చాపల శ్రీనివాస్ ముదిరాజ్

వికారాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 13): వికారాబాద్ మార్కెట్ కమిటి చైర్మన్ పదవిని ఎట్టకేలకు భర్తి చేశారు. గత రెండు సంవత్సరాలుగా చైర్మన్ పదవి ఖాళీగా ఉండగా ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అర్ద సుధాకర్ రెడ్డి ప్రధాన అనుచరుడు చాపల శ్రీనివాస్ ముదిరాజ్‌ను తాజాగా వికారాబాద్ మార్కెట్ కమిటి చైర్మన్‌గా నియమించారు. సంవత్సరం నుండి ఈ చైర్మన్ పదవి కోసం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దాయనతో ఎన్నో పైరావీలు జరిపారు. పలువురు ఆశావాహులు ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికి ఫలితం దక్కలేదు. ఎట్టకేలకు యువ నాయకుడైన చాపల శ్రీనివాస్ ముదిరాజ్‌కే చైర్మన్ పదవి దక్కింది. అయితే ప్రమాణ స్వీకార కార్యక్రమం కూడా త్వరలో జరుపనున్నట్లు తెలుస్తుంది.

## నేడు కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం...

### మార్కెట్ కమిటీ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షుడు బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్



**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 13)** నేడు కుల్కచర్ల మండల కేంద్రంలోని విజయచంద్ర ఫంక్షన్ హాల్లో 1గంటలకు కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షుడు బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ... ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఏఐసీసీ పరిశీలకులు హాజరవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## నవగ్రహ విగ్రహాల ఏర్పాటుకు యువకుల విరాళం

### శ్రీరంగవరం రామాలయంలో ఆధ్యాత్మిక చైతన్యానికి నాంది



**మేడ్చల్ మేజర్ న్యూస్ (అక్టోబర్, 13):**ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరంగవరం గ్రామం రామాలయంలో నవగ్రహ విగ్రహాల ఏర్పాటు కోసం గ్రామ యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. దేవాలయ అభివృద్ధి కోసం మొత్తం రూ.1,01,116 (లక్ష ఒక వెయ్యి నూట పదహారు) రూపాయలను శ్రీరంగవరం శ్రీరామ భక్త హనుమాన్ సేన ట్రస్ట్ వారికి విరాళంగా అందజేశారు. విరాళం అందజేసిన యువకులలో విజయ్ కుమార్, కొరివి శ్రీకాంత్, తలారి శ్రీనివాస్, పల్నాటి నవీన్, అన్నవరపు వెంకట్ తదితరులు ఉన్నారు. వీరు అందరూ కలసి దేవాలయానికి విరాళం సమర్పించి, నవగ్రహ విగ్రహాల ప్రతిష్ఠాపనకు సహకారం అందించారు.

ఈ సందర్భంగా శ్రీరంగవరం మాజీ సర్పంచ్ సురేందర్ మాట్లాడుతూ, “గ్రామ యువత ఆధ్యాత్మికత వైపు ఆకర్షితులవడం, దేవాలయ అభివృద్ధికి చేతులందించడం ఎంతో ఆనందకరమైన విషయం. నవగ్రహ విగ్రహాల ఏర్పాటుతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం మరింత బలపడుతుంది,” అని అన్నారు. మాజీ సర్పంచ్ సురేందర్, పిఏసి డైరెక్టర్ భూపాల్, భానుచందర్, కృష్ణ, మాజీ సర్పంచ్ పోచయ్య, నవీన్, వెంకట్, శ్రీనివాస్, దాది వెంకటేష్, రాజిరెడ్డి, నరసింహ, ఆంజనేయులు, అశోక్, తలారి జగదీష్, ప్రవీణ్, దాది ప్రవీణ్, నాగారం రాజు, నాగ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
14 అక్టోబర్ 2025

# సిసి రోడ్డు నిర్మించారు.. ఫుట్‌పాత్ మరిచారు..!

- బిటి నిర్మాణంలో భాగంగా నల్లవారిపల్లి స్కూల్ సమీపం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు సీసీ రోడ్డు నిర్మాణం
- సిసిరోడ్డుకు ఇరువైపులా ఫుట్‌పాత్ ఏర్పాటుచేయకపోవడంతో ఎదురెదురు వాహనాల రాకపోకలకు ఇబ్బందులు
- వెంటనే ఫుట్‌పాత్ నిర్మించి పాదచారులు, వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తీర్చాలంటున్న స్థానికులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 13): మాడ్గుల మండలం అవురుపల్లి నుండి నల్లవారిపల్లి గ్రామం వరకు యేండ్ల కాలంగా పెండింగ్‌లో ఉన్న బిటిరోడ్డు నిర్మాణం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక చొరవతో ఇటీవలే పూర్తిచేశారు. అవురుపల్లి నుండి నల్లవారిపల్లి ప్రభుత్వ పాఠశాల సమీపం వరకు బిటి రోడ్డు నిర్మించగా పాఠశాల సమీపం నుండి గ్రామ ప్రధాన కూడలిలో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు సుమారు 15 ఫీట్ల సిసి రోడ్డును నిర్మించి సిసిరోడ్డుకు ఇరువైపులా ఫుట్‌పాత్ ఏర్పాటుచేయకపోవడంతో ఎదురెదురు వాహనాల రాకపోకల సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవున్నవి. ఈ క్రమంలో సోమవారం మధ్యాహ్నం 3-30 గంటల సమయంలో మాడ్గుల నుండి ఆమనగల్లుకు వెళ్తున్న మహేశ్వరం ఆర్టీసి డిపో బస్సు, అదే డిపోకు చెందిన మరో ఆర్టీసి బస్సు మాడ్గుల మీదుగా మాల్ వెళ్ళడానికి నల్లవారిపల్లి గ్రామంలోకి వచ్చి ఇరుకైన సిసిరోడ్డుపై ఎదురుపడ్డాయి. దీంతో రోడ్డు నిర్మాణ కాంట్రాక్టర్ సిసి రోడ్డు పక్కన ఫుట్‌పాత్ ఏర్పాటుచేయకపోవడంతో ప్రమాదకరంగా మారి రెండు బస్సులు రోడ్డు దిగలేక, ముందుకు కదలలేకపోగా మాడ్గుల నుండి వస్తున్న ఆర్టీసి బస్సు అంబేద్కర్ విగ్రహం వరకు రివర్స్ తీసుకొని మాల్ వెళ్ళే బస్సుకు దారిచ్చింది. అంతేగాకుండ ఈ సిసిరోడ్డుపై కార్లు, ఇతర వాహనాలు రాకపోకలు సాగించే సమయంలో ఎదురుగా ద్విచక్ర వాహనాలు వచ్చినా రోడ్డు దిగలేని పరిస్థితి నెలకొనడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు స్థానికులు తెలిపారు. ఇప్పటికైనా సంబంధితశాఖల అధికారులు స్పందించి సదరు రోడ్డు నిర్మాణ కాంట్రాక్టర్‌చే సిసిరోడ్డుకు ఇరువైపులా ఫుట్‌పాత్ ఏర్పాటుచేసేలా చర్యలు చేపట్టాలని గ్రామస్థులతో పాటు ప్రయాణీకులు కోరుతున్నారు.

# ఆర్కపల్లిలో పిడుగుపాటుకు గురై ఆవు మృతి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 13): మాడ్గుల మం డలం ఆర్కపల్లి గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి దాటిన తరువాత కురిసిన భారీ వర్షానికి పిడుగుపాటు సంభవించి ఇదే గ్రామానికి చెందిన జమీల్ అనే రైతుకు చెందిన ఆవు మృతిచెందింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జమీల్ తన పశవులను వ్యవసాయ పొలం వద్ద కట్టివుంచగా ఆదివారం అర్ధరాత్రి కురిసిన వర్షంలో పిడుగుపాటు సంభవించి ఆవు అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలిపారు. ఈ మేరకు బాధిత రైతు సోమవారం ఉదయం పిడుగుపాటుకు గురైన తన ఆవు గురించి ఇర్విన్ పశువైద్యులు శంకర్‌యాదవ్‌కు సమాచారం ఇవ్వడంతో జెవిఓ రాజరాములు ఘటనాస్థలాన్ని సందర్శించి మృతిచెందిన ఆవును పరిశీలించారు. ఈమేరకు పిడుగుపాటుకు గురై మృతిచెందిన ఆవు విలువ సుమారు 80వేల రూపాయలు ఉంటుందని, బాధిత పాడిరైతును ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరారు.

# బిఆర్‌ఎస్ పార్టీలో చేరిన నార్సింగి ఎంఐఎం నాయకులు

గండిపేట్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 13) నార్సింగ్ మున్సిపాలిటీలో ఏఐ ఎంఐఎం పార్టీకి భారీగా నష్టం వాటిల్లింది. నార్సింగి మున్సిపాలిటీ కి చెందిన ఆల్ ఇండియా మజ్లిస్ -ఏ -ఇత్తేహాదుల్ ముస్లిమీన్ పార్టీకి చెందిన సుమారు 100 మంది ముఖ్య నాయకులు నార్సింగి బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి , బిఆర్‌ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి సమక్షంలో పార్టీ కండువాని కప్పుకున్నారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్‌ఎస్ పార్టీ పై ప్రజలకు మరింత నమ్మకం పెరిగింది అని అన్నారు. గతంలో కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాయని గుర్తు చేశారు. మరలా బిఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి రావాలని ప్రజలందరూ కోరుకుంటున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ విభాగం అధ్యక్షుడు షేక్ ముక్తార్ పాషా, ముత్యాలు, గణేష్ రెడ్డి ,గణేష్ ముదిరాజ్ ,శ్రీకాంత్ రెడ్డి, గబ్బర్ సింగ్, సంతోష్, చిరంజీవి, మల్లేష్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.



# బిజెయంసిలో విద్యుత్ దీపాలు రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి : రావుల కోళ్ల నాగరాజ్



గండిపేట్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 13) బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు కాలనీలలో విద్యుత్ దీపాలతో పాటు రోడ్లకు మరమ్మత్తులను చేపట్టాలని సోమవారం కార్పొరేషన్ అధికారులకు వినతి పత్రాన్ని అందజేసిన బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు రావుల కోళ్ల నాగరాజ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీపావళి పండుగ సమీపిస్తుండడంతో కార్పొరేషన్ పరిధిలో అన్ని ప్రాంతాలలో నూతన విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలన్నారు. దీంతోపాటు కార్పొరేషన్ పరిధిలోని ప్రధాన రోడ్డు మార్గాలు వర్షాల కారణంగా దెబ్బతిన్నాయని వాటిని కూడా వెంటనే మరమ్మతులు చేయించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో గంగాని రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కట్టడాలను తొలగించి రోడ్డు విస్తరణ చేపట్టాలి

## మున్సిపల్ కమిషనర్‌కు మొర్ర కార్తీక్‌రెడ్డితో కలిసి స్థానికుల వినతి



కొత్తూర్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 13): కొత్తూరు మున్సిపాలిటిలోని పాత జాతీయ రహదారి నుంచి మున్సిపల్ కార్యాలయం (పాత గ్రామ పంచాయతీ కార్యాలయం) వైపు వెళ్లే రోడ్డులో ప్రభుత్వ పాఠశాల భవనం ప్రహరీకి ఆనుకుని అక్రమంగా నిర్మించిన భవనం, డబ్బాలను తొలగించి రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని సోమవారం నాయకులు మొర్ర కార్తీక్‌రెడ్డితో కలిసి స్థానికులు మున్సిపల్ కమిషనర్ బాలాజీకి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పాత మున్సిపల్ కార్యాలయానికి వెళ్లే రోడ్డు అసలే ఇరుకుగా ఉండగా దానికితోడు కూరగాయలు, చిరు వ్యాపారాలు రోడ్లపై విక్రయాలు కొనసాగిస్తుండడంతో వాహనాలు వచ్చిపోయేందుకు తీవ్ర ఇబ్బంది కలుగుతున్నదని వివరించారు. దీంతో రోడ్డు పక్కన డబ్బాలు, ఇతర భవనాలను తొలగించి విశాలమైన రోడ్డు నిర్మాణం చేపడితే వాహనదారులకు ట్రాఫిక్ సమస్య తీరుతుందని వారు పేర్కొన్నారు. పాఠశాల గోడకు ఉన్న స్థలంలో కూరగాయల వ్యాపారాలు నుంచి కొందరు రోజు వారీగా అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారని వారు ఆరోపించారు. కమీషనర్‌కు వినతిపత్రం అందజేసినవారిలో బండి శ్రావణ్, కుమార్, మేకల నర్సింహ్మా యాదవ్, మాసుల సురేందర్, రాజు తదితరులున్నారు.

# యోగా పోటీలో భాష్యం బ్లూమ్స్ విద్యార్థులు ప్రతిభను చాటారు



గండిపేట్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 13)తెలంగాణ రాష్ట్ర స్థాయి యోగా పోటీలో నార్సింగి మున్సిపాలిటీ భాష్యం బ్లూమ్స్ విద్యార్థులు రికార్డు బద్దలు కొట్టారు . ఆదియోగి పరమేశ్వర యోగ అకాడమి ఆధ్వర్యంలో నిర్వహించిన నాలుగవ రాష్ట్రస్థాయి యోగాసన పోటీల్లో భాష్యం బ్లూమ్స్ విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించి పథకాల వర్షం కురిపించారు. ఈ యోగ పోటీలో నార్సింగి మాజీ ఎంపీటీసీ సాయిరాం ముదిరాజ్ కూతురు జల్లి సమన్వి బంగారు పతకం సాధించింది. యోగ పోటీల్లో పథకాలను సాధించిన విద్యార్థులను భాష్యం బ్లూమ్స్ ప్రిన్సిపల్ అర్చన సురేష్ నాయుడు అభినందించారు. విద్యార్థుల క్రమశిక్షణను కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో యోగా గురువులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పీర్జా పూర్ గ్రామములో ఇందిరమ్మ ఇళ్లు స్లాబ్‌కు పూజలు - స్థానిక ఎం పి డి ఓ. ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా పూజ

జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( అక్టోబర్:13): మండల పరిధిలోని పిర్జాపూర్ గ్రామములో సోమవారం నాడు స్థానిక ఎం పి డి ఓ. మండలంలో నీ అన్ని గ్రామాల లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ఎలా జరుగుతు న్నయో పర్యవేక్షించారు. పీర్జా పూర్ లో నీ ఓ ఇందిరమ్మ ఇళ్లు స్లాబ్ పనులు చేయడానికి స్థానిక ఎం పి డి ఓ. ను నియోజక వర్గ బి సి సెల్ అధ్యక్షుడు ఎన్. చంద్రశే కర్ మాజీ ఎం పి టి సి సత్యనారాయణ రెడ్డి లురప్పించారు. ఎం పి డి ఓ. ప్రవీణ్ కుమార్ చే స్లాబ్ ను పూజలు నిర్వహించారు. అనంతరం ఎం పి డి ఓమాట్లాడుతూ ఈ మండలంలో ఇందిరమ్మ ఇళ్లు త్వరిత గతిన అందరూ ఇందిరమ్మ ఇళ్లు పూర్తిచేసుకు నాలనీ ఆయన తెలిపారు. ఈ గ్రామంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో నూతన ఇందిరమ్మ ఇళ్లు కు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చలివేంద్ర ము పల్లి రాజు, ఎర్రగొమ్ము నర్సింహులు, ఎన్. చంద్రశేఖర్, మాజీ ఎం పి టి సి సత్యనారాయణ రెడ్డి, రాంచెందర్, ఆ గ్రామ పెద్దలు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.



# గీతంలో విజయవంతంగా ముగిసిన టెక్ ఫెస్ట్ జోనల్స్



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: భారతీయ సాంకేతిక సంస్థ (ఐఐటీ) బాంబే సహకారంతో హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఆసియాలోనే అతి పెద్ద సైన్స్ అండ్ టెక్నాలజీ ఫెస్టివల్ %-%టెక్ ఫెస్ట్, ఐఐటీ బాంబే యొక్క ప్రాంతీయ రౌండ్ అయిన టెక్ ఫెస్ట్ హైదరాబాద్ జోనల్స్ 2025ను విజయవంతంగా నిర్వహించింది. గీతంలోని ఈఈసీఈ విభాగంతో పాటు జీ-ఎలక్ట్రా (స్మార్ట్ సిస్టమ్స్ క్లబ్) నిర్వహించిన ఈ టెక్ ఫెస్ట్ జోనల్స్ పోటీలు విద్యార్థుల లో ఆవిష్కరణ, సమస్య పరిష్కారం, సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. అదే సమయంలో వారి నైపుణ్యాలు, సృజనాత్మకతను ప్రదర్శించడానికి జాతీయ వేదికను అందించారు.

హైదరాబాదు ఎడిషన్ లో నాలుగు ప్రధాన పోటీలు జరగ్గా, ఈ ప్రాంతంలోని పాఠశాలలు, కళాశాలలకు చెందిన పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

కోడ్ కోడ్: ఆన్ లైన్ కోడింగ్ ఛాలెంజ్ (తొమ్మిదో తరగతి నుంచి ఇంజనీరింగ్ చివరి ఏడాది విద్యార్థుల వరకు)మెష్ మెరైజ్: లైన్ ఫాలోవర్ రోబోటిక్స్ ఛాలెంజ్ కోజ్మో క్లెంచ్: పిక్ అండ్ ప్లేస్ మాన్యువల్ నియంత్రించే కంట్రోల్డ్ బాట్ పోటీ టీఎఫ్ వో (టెక్ ఫెస్ట్ ఒలింపియాడ్): పాఠశాల విద్యార్థుల కోసం టెక్నికల్ క్విజ్ (8-10 తరగతులు)గీతంలోని ఆరుగురు అధ్యాపకులు, 40 మంది విద్యార్థి వాలంటీర్లు, ఇద్దరు సాంకేతిక సిబ్బంది సమన్వయంలో దాదాపు 400 మందికి పైగా ఔత్సాహిక విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీలు అసాధారణమైన సృజనాత్మకత, బృంద కృషి, ఆవిష్కరణలను ప్రదర్శించి విజయవంతంగా ముగిశాయి. ఇందులో పాల్గొన్న వారందరికీ ప్రశంసా పత్రాలను అందజేశారు.స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి. మాధవిల పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని, అధ్యాపకులు ఎం.నరేష్ కుమార్, బి. బాలాజీ నాయక్ సమన్వయం చేశారు. విద్యార్థి సమన్వయకర్తలు ఎం.గౌరీశంకర్, ఎ.వేణురెడ్డి తదితరులు అంకితభావంతో ఈ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించి, విజయవంతం చేయడానికి కృషి చేశారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



కడ్తాల్, మేజర్న్యూస్ (అక్టోబర్ 13): కడ్తాల్ మండల పరిధిలోని శ్రీలక్ష్మి వెంచర్ వద్ద గల కార్ మెకానిక్ షెడ్డు సమీపంలో సోమవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టి 36యేండ్ల వ్యక్తి మృతిచెందినట్లు కడ్తాల్ సి.ఐ గంగాధర్ తెలిపారు. ఈమేరకు ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన జల్కం శేఖర్ (36) సోమవారం మధ్యాహ్నం తన వ్యవసాయపొలం వద్ద పనులు ముగించుకొని బైక్పై ఇంటికి వస్తుండగా శ్రీలక్ష్మి వెంచర్ వద్ద గల కార్ మెకానిక్ షెడ్డు సమీపంలో అతను ప్రయాణిస్తున్న బైక్ను గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో జల్కం శేఖర్ తీవ్ర రక్తగాయాలకు గురికాగా వెంటనే చికిత్స నిమిత్తం మహేశ్వరం ప్రభుత్వాసుపత్రికి తరలించడంతో అతన్ని పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు ధృవీకరించారని సి.ఐ వివరించారు. ఈమేరకు మృతుడి సోదరుడు రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సి.ఐ గంగాధర్ తెలిపారు.

## ఉద్యానవన క్షేత్రాలు సందర్శించిన అదనపు డిఆర్డిఓ



యాచారం, మేజర్ న్యూస్ ( అక్టోబర్ 13): యాచారం మండల కేంద్రంలోని గన్ గల్, యాచారం గ్రామ పంచాయతీ పరిధిలో సోమవారం అదనపు డి ఆర్ డి ఓ సుభాషిణి పర్యటించారు. ఈ సందర్భంగా ఉద్యానవన క్షేత్రాలు, 10% లేఅవుట్ భూమిలోని ఉపాధి హామీ పనులను సందర్శించారు. ఉద్యాన వన పంటల మనుగడ, నిర్వహణ, ఎరువు, స్ప్రే ఇతర అంశాల పై సంబంధిత సిబ్బందికి వివరించారు. మొక్కల పెంపకం ప్రధానమని, మొక్కలు లేనిదే మనుగడ లేదని తెలిపారు. ఈ కార్యక్రమం ఎంపీడీఓ రాధా రాణి, ఉపాధి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పోటీ చేస్తాం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :హైదరాబాద్ బాగ్ లింగంపల్లి షోయబ్ ఆడిటోరియం లో సోమవారం తెలంగాణ డెమోక్రటిక్ ఫ్రంట్ మరియు తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పై తెలంగాణ ఉద్యమకారుల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. తెలంగాణ డెమోక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు సుద్దమళ్ళ వెంకటస్వామి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వివిధ ఉద్యమ సంఘాల,ఉద్యమ జేఏసీల,పార్టీల నేతలు, ప్రతినిధులు పాల్గొనారు.ఈ సందర్భంగా గత అసెంబ్లీ ఎన్నికల సందర్బంగా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చని నేపథ్యంలో వచ్చే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమకారులు నుండి ఉమ్మడి అభ్యర్థులను నిలబెట్టి అధికార కాంగ్రెస్ పార్టీ కి తగిన విధంగా బుద్ది చెప్తామంటూ హెచ్చరించారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను గుర్తించకుండా కేసీఆర్ ప్రభుత్వం దశాబ్ద కాలం అణిచివేతకు పాల్పడ్డారని, నేడు ఉద్యమకారుల పోరాటాల ఫలితంగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కూడా రెండు సంవత్సరాలుగా ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ ఉద్యమకారులను మభ్య పెడుతుందని మండిపడ్డారు. ఇప్పటివరకు కనీసం ఉద్యమకారులను గుర్తించడానికి ఒక కమిటీ కూడా ప్రకటించకపోవడం విచారకరం అన్నారు. అందుకే వచ్చే జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో పోటీ చేయడం ద్వారా ప్రధాన పార్టీల అభ్యర్థులను ఓడించి ఉద్యమకారుల సత్తా చాటే ప్రయత్నం చేస్తామని అంటూ వక్తలు ప్రకటించారు.ఈ సమాలోచన సదస్సు లో తెలంగాణ ఉద్యమ కారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు ప్రఫుల్ రామ్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి చంద్రన్న ప్రసాద్,మోహన్ బైరాగి, అంసోల్ లక్ష్మణ్, నాగుల శ్రీనివాస్ యాదవ్, ప్రజ్యోత్ కుమార్, సుజి, లావణ్య,జానకి రెడ్డి, సుచరిత,1969 ఉద్యమకారులు బోయపల్లి రంగారెడ్డి శంకర్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

# పుస్తకావిష్కరణ..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :మహిత సాహితి శ్రీత్యాగరాయ గానసభ సంయుక్త అధ్వర్యంలో శ్రీమతి సత్యవతి దినవహి గారు రచించిన సంక్షిప్త రామయణము మరియు సుందరాకాండము సప్తపదుల సంపుటి ఆవిష్కరణ ఆదివారం ఉదయం పది గంతలకు గుండవరపు హనుమంతరావు వేద్దిక , త్యాగరాఅగానసభ ప్రాంగణంలో ఎంతో ఆత్మీయంగా జరిగింది. సప్తపది సృజన కర్త శ్రీ సుధామ అధ్యక్షతన ప్రముఖ కథా , రచయిత విమర్శకులు, కవి శ్రీ విహారి గారు ముఖ్య అతిథిగా, ఆవిష్కర్తగా పుస్తకాన్ని ఆవిష్కరించి సాహిత్య విలువల గురించి చక్కని విషయాలు ప్రస్తావించారు. శ్రీమతి సుందరీ నాగమణి పుస్తకాన్ని జన రంజకంగా సమీక్షించారు. రచయిత్రి తన సాహితీ ప్రస్థానాన్ని క్లుప్తంగా వివరించారు. మహితసాహితి అధ్యక్షురాలు శ్రీపాద స్వాతి, కార్యదర్శి శిష్టా మాధవి కర్యక్రమాన్ని నిర్వహించారు. అధ్యక్ష్యులు సప్త పదుల ఉద్భవం గురించి వేగంగా విస్తరిస్తూ పుస్తకాలు పుస్తకాలుగా వ్యాప్తి చెందడం గురించి చెప్పారు.మహిత సాహితి ఎలాటి ధనాపేక్ష లేకుండా సాహితీ కార్యక్రమాలు నిర్వహిస్తూ సాహితి సేవ చేస్తోంది.ఆసక్తి కరంగా సాగిన కార్యక్రమం మాధవి గారి వందన సపర్పణతో ముగిసింది.

## శాశ్వత పరిష్కారం చూపండి : ఆకుల సతీష్




నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో సుచిత్ర నుండి షాపూర్ నగర్ వరకు వెళ్లే ప్రధాన రోడ్డులో ఫాక్ సాగర్ నాలాపై కేవలం 10 అడుగుల రోడ్ మాత్రమే ఉండటం వల్ల ప్రతిరోజూ వందలాది వాహన దారులు తీవ్ర ట్రాఫిక్ సమస్యలను ఎదుర్కొంటున్నారని, ఈ సమస్యపై పలుమార్లు ప్రజలు ఆందోళన వ్యక్తం చేసినా, ఇప్పటివరకు ఎలాంటి శాశ్వత పరిష్కారం లభించలేదని ఆకుల సతీష్ పేర్కొన్నారు. సోమవారం పులి బలరాం, ఆకుల సతీష్ నాయకత్వంలో స్థానిక ప్రజలతో కలిసి కుత్బుల్లాపూర్ డిప్యూటీ కమిషనర్ నరసింహకి ఫిర్యాదు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ ప్రజలు దశాబ్దాలుగా ట్రాఫిక్ కష్టాలతో సతమతమవుతున్నారు. తన సొంత గ్రామంలోని రోడ్డు విస్తరణ పనుల వల్ల భూములు కోల్పోయిన ప్రజలకు ఇప్పటివరకు నష్టపరిహారం కూడా ఇవ్వలేని చేతగాని ఎమ్మెల్యే ఇప్పుడు బ్రిడ్జ్ పనులు చేయకుండానే సన్మానాలు చేసుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. వెంటనే ఎస్ఆర్డీపీ, జీహెచ్ఎంసీ అధికారులు స్టీల్ బ్రిడ్జ్ నిర్మాణ పనులు ప్రారంభించకపోతే మున్సిపల్ ఆఫీస్ ముందు భారీ ధర్నా చేపడతామని హెచ్చరించారు.పార్క్ అభివృద్ధి పనులు తక్షణమే ప్రారంభించాలి జీడిమెట్ల డివిజన్ పరిధిలోని రుక్మిణి ఎస్టేట్ కాలనీలో పార్క్ స్థలాన్ని ఎమ్మెల్యే బంధువులు ఆక్రమించినట్లు స్థానికులు ఫిర్యాదు చేయగా, హైడ్రా అధికారులు తక్షణమే స్పందించి ఆ స్థలాన్ని రక్షించి, కాంపౌండ్ వాల్ నిర్మించి బోర్డు ఏర్పాటు చేశారన్నారు. అయితే ఇప్పటివరకు పార్క్ శుభ్రత, పచ్చదనం, బెంచీలు, పిల్లల ఆట స్థల అభివృద్ధి వంటి పనులు చేపట్టకపోవడంపై పులి బలరాం, ఆకుల సతీష్ డిప్యూటీ కమిషనర్ను ప్రశ్నించారు. దీనిపై స్పందించిన డిప్యూటీ కమిషనర్ వారం రోజుల్లో పార్క్ను పూర్తిగా అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నల్ల జై శంకర్ గౌడ్, అరుణ్ రావు, జగదీష్ గుప్తా, దయాకర్, రామకృష్ణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కాశమోని శ్యామ్ రావు ముదిరాజ్కు మహాత్మా గాంధీ శాంతి పురస్కారం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : గత 30 సంవత్సరాలుగా సమాజసేవతో పాటు, కాంగ్రెస్ పార్టీ ఓ బి సి సెల్ గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షులు, పాతబస్తీ ఛత్రినాక ఉప్పుగూడా నివాసి కాశమోని శ్యామ్ రావు ముదిరాజ్ కు మహాత్మా గాంధీ జయంతి ముగింపు ఉత్సవాలు , అంతర్జాతీయ అహింసా దినోత్సవం సందర్భంగా ఈ అవార్డును ఎంపిక చేసామని సహకార్ స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర శాఖ అధ్యక్షులు బత్తుల హేమంత్ నేడు ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు.

గత 25 సంవత్సరాలుగా నగరపాలక సంస్థ , ప్రభుత్వ నిధులతో పాతబస్తీ సంక్షేమ అభివృద్ధికై రోడ్లు వేయడం, వీధిదీపాయలు అమర్చించడం, డ్రైనేజ్ పైపులను సరిగా చేసి కొత్త పైపులను వేయించడం, స్మశాన వాటికలో మంచినీళ్ల సౌకర్యం నల్లాల అభివృద్ధి నిర్మించడం, స్మశాన వాటికలో అన్ని సౌకర్యాలు ఉండేటట్టు చేయడం ద్వారా ఈ కృషిని గుర్తించి ఎన్నో పురస్కారాలు పొందారని అన్నారు. మదర్ తెరిసా స్మాల్ అవార్డు, గ్లోబల్ శాంతి పురస్కారం, జాతీయ ఐక్యత పురస్కాలు, జాతీయ సమైక్యత పురస్కాలను అలా ఎన్నో అందుకొని, అందరిని కలుపుకొని సమాజాభివృద్ధికై కృషి చేస్తున్నందుకు ఈ అవార్డు ను ప్రకటించడం జరిగిందని సహకార్ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు బత్తుల హేమంత్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈనెల 14వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు అబిడ్స్ లోని లో తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియంలో జరిగే ముగింపు ఉత్సవాలను తెలంగాణ రాష్ట్ర మొదటి శాసన సభాపతి మరియు తెలంగాణ రాష్ట్ర శాసనమండలి సభ్యులు మధుసూదన చారి, హైకోర్టు మాజీ న్యాయమూర్తి మరియు మాజీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అడ్జస్ట్మెషన్ ట్రిబ్యునల్ కోర్ట్ చైర్మన్ న్యాయమూర్తి జస్టిస్ వామనరావు, మాజీ కేంద్ర మంత్రివర్యులు వేణుగోపాలచారి,తెలుగు సినీ హాస్యనటుడు, డాక్టర్ బాలిరెడ్డి పృథ్వీరాజ్, బీసీ సంఘం జాతీయ నాయకుడు మరియు రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు.